# ఎల్లో సింగం
YELLOW SINGAM

డిజిటల్ న్యూస్ పేపర్ || ఎడిటర్ సూర్యచౌదరి

సంపుటి: 1 | సంచిక: 198 | పేజీలు 11 | వెల 4/- | శుక్రవారం 18 జూలై 2025


# సీమకు నిండు నవ్వు..

## - సీఎం చంద్రబాబుని చిత్తశుద్ధి ఫలితం!



- హంద్రీనీవా కాల్వలతో 6 లక్షల ఎకరాలకు సాగునీరు.. 33 లక్షల మందికి తాగునీరు
- ఎన్టీఆర్ కలను సాకారం చేసిన నేత చంద్రబాబు
- సీమ అంటే ఓట్ల రాజకీయం కాదు... అభివృద్ధే మా సంకల్పం
- నీటి కోసం కాకుండా, నీటి ద్వారా సీమకు భవిష్యత్తు!
- ఒక్క ఛాన్స్ అంటే డ్రామాలు కాదు... అభివృద్ధే మా ప్రామాణికత
- ప్రాజెక్ట్ పనులు పూర్తి చేయడమంటే సినిమా సెట్టింగ్ కాదు: మాకదే నిజం
- సుపరిపాలనకు తొలి అడుగు... సంక్షేమం కోసం బలమైన వేదిక
- 'తెలంగాణతో పోరాటం కాదు.. నీటిపంచుకోవడమే ధర్మం
- సాగునీటి వినియోగదారులతో సమావేశంలో సీఎం చంద్రబాబు
- రికార్డు సమయంలో ప్రాజెక్టు పనుల పూర్తిలో భాగస్వామ్యమైన మంత్రులు, అధికారులకు అభినందన

హంద్రీనీవా ప్రాజెక్టు ద్వారా 6 లక్షల ఎకరాలకు సాగునీరు, 33 లక్షల మందికి తాగునీటి గుండెదడిపించే భరోసా. "రాయలసీమకు నీళ్లిచ్చానన్న సంతృప్తి జీవితాంతం మరువలేను," అని గర్వంగా పేర్కొన్న ముఖ్యమంత్రి చంద్రబాబు, అభివృద్ధే తన అసలైన రాజకీయం అని మరోసారి నిరూపించారు.

## పరిశుభ్రతలో ఏపీ ముందంజ

స్వచ్ఛ సర్వేక్షణ్‌లో ఏపీ కీర్తిపతాకం.. అవార్డులతో అంకితభావం: మంత్రి నారాయణ

- ఐదు మున్సిపాలిటీలకు గౌరవం
- జీవీఎంసీ, రాజమండ్రికి ప్రత్యేక పురస్కారం
- సీఎం చంద్రబాబు పర్యవేక్షణే విజయానికి మూలం
- పారిశుద్ధ్య సిబ్బందికి మంత్రి నారాయణ అభినందన
- వివిధ కేటగిరీల్లో అవార్డులు దక్కించుకున్న ఏపీ మున్సిపాల్టీలు
- విజయవాడ, గుంటూరు, తిరుపతి, జీవీఎంసీ, రాజమండ్రిలకు అవార్డులు
- రాష్ట్రపతి చేతుల మీదుగా అవార్డులు అందుకున్న మంత్రి నారాయణ

## శాంతి భద్రతల పరిరక్షణే లక్ష్యం

అత్యాధునిక పోలీస్ శిక్షణా కేంద్రానికి శంకుస్థాపన

- 46 ఎకరాల్లో రూ.32 కోట్ల వ్యయంతో కేంద్ర నిర్మాణం
- సైబర్ నేరాల నియంత్రణకు ప్రత్యేక శిక్షణా ఏర్పాట్లు
- మరైన్ పోలీస్ స్టేషన్ పునరుద్ధరణకు చర్యలు
- పురుషులు, మహిళలకు వేర్వేరు శిక్షణా వసతులు
- జిల్లా గర్వంగా నిలిచే కేంద్రంగా మచిలీపట్నం
- పోలీసుల శిక్షణకు పింగళి వెంకయ్య, పట్టాభి పేర్లు భవనాలకు
- లక్ష సీసీ కెమెరాలతో పోలీస్ వ్యవస్థ పటిష్టం
- డ్రగ్స్, గంజాయి రవాణా నిరోధానికి టెక్నాలజీ వినియోగం
- కర్రగహారంలో భూమిపూజ నిర్వహించిన హోం మంత్రి అనిత

## ఏపీకి భారీ పెట్టుబడుల వర్షం



- 22 ప్రాజెక్టులు.. 30,899 ఉద్యోగాలకు మార్గం
- 8వ ఎస్ఐపీబీ సమావేశంలో రూ.39,473 కోట్లకు ఆమోదం!
- మొత్తం పెట్టుబడులు రూ.5.74 లక్షల కోట్లు.. 5 లక్షల ఉద్యోగాలు
- పారిశ్రామిక ప్రాజెక్టుల చుట్టూ ఎకో సిస్టం ఏర్పాటు చేయాలన్న సీఎం చంద్రబాబు
- ప్రాజెక్టులకు మౌలిక వసతుల కల్పనపై సీఎం ప్రత్యేక దృష్టి
- ఇంధన, ఐటీ, ఫుడ్ ప్రాసెసింగ్, పర్యాటక రంగాల్లో కీలక ప్రాజెక్టులు
- ఎంప్లాయిమెంట్ పోర్టల్‌తో ఉద్యోగ సమాచారం సులభంగా అందుబాటులోకి
- పారిశ్రామికీకరణతో అభివృద్ధి వైపు దూసుకెళ్తున్న ఏపీ
- 8 ఎస్ఐపీబీ సమావేశాల్లో 109 ప్రాజెక్టులకు ఆమోదం
- పారిశ్రామిక ప్రాజెక్టుల చుట్టూ ఎకోసిస్టం ఏర్పాటు చేయాలని సీఎం ఆదేశం

# ఏపీకి భారీ పెట్టుబడుల వర్షం

- 22 ప్రాజెక్టులు.. 30,899 ఉద్యోగాలకు మార్గం
- 8వ ఎస్ఐపీబీ సమావేశంలో రూ.39,473 కోట్లకు ఆమోదం!
- మొత్తం పెట్టుబడులు రూ.5.74 లక్షల కోట్లు.. 5 లక్షల ఉద్యోగాలు
- పారిశ్రామిక ప్రాజెక్టుల చుట్టూ ఎకో సిస్టం ఏర్పాటు చేయాలన్న సీఎం చంద్రబాబు
- ప్రాజెక్టులకు మౌలిక వసతుల కల్పనపై సీఎం ప్రత్యేక దృష్టి
- ఇంధన, ఐటీ, ఫుడ్ ప్రాసెసింగ్, పర్యాటక రంగాల్లో కీలక ప్రాజెక్టులు
- ఎంప్లాయిమెంట్ పోర్టల్‌తో ఉద్యోగ సమాచారం సులభంగా అందుబాటులోకి
- పారిశ్రామికీకరణతో అభివృద్ధి వైపు దూసుకెళ్తున్న ఏపీ
- 8 ఎస్ఐపీబీ సమావేశాల్లో 109 ప్రాజెక్టులకు ఆమోదం
- పారిశ్రామిక ప్రాజెక్టుల చుట్టూ ఎకోసిస్టం ఏర్పాటు చేయాలని సీఎం ఆదేశం



**అమరావతి, జూలై 17(ఎల్లో సింగం):** రాష్ట్రంలో ఏర్పాటు అవుతున్న పారిశ్రామిక ప్రాజెక్టుల చుట్టూ సంబంధిత ఎకో సిస్టం వచ్చేలా చూడాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశించారు. ఎకో సిస్టం ద్వారా ఆయా ప్రాజెక్టులతో పాటు స్థానికులు, అనుబంధ సంస్థలకూ లబ్ది కలుగుతుందని సీఎం స్పష్టం చేశారు. గురువారం సీఎం క్యాంపు కార్యాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన 8వ రాష్ట్రస్థాయి పెట్టుబడుల ప్రోత్సాహక బోర్డు సమావేశం జరిగింది. ఈ సమావేశానికి మంత్రులు నారా లోకేష్, కె.అచ్చెన్నాయుడు, పయ్యావుల కేశవ్, టీజీ భరత్, అనగాని సత్యప్రసాద్, గొట్టిపాటి రవికుమార్, కందుల దుర్గేష్, వాసంశెట్టి సుభాష్ లు హాజరయ్యారు. ఎస్ఐపీబీ సమావేశానికి సీఎస్ కె.విజయానంద్ సహా వివిధ శాఖల ఉన్నతాధికారులు హాజరయ్యారు. ఐటీ, ఫుడ్ ప్రాసెసింగ్, ఇంధన, పర్యాటక రంగాలకు సంబంధించిన రూ.39,473 కోట్ల విలువైన పెట్టుబడులకు రాష్ట్రస్థాయి పెట్టుబడుల ప్రోత్సాహక బోర్డు ఆమోదాన్ని తెలియచేసింది. పరిశ్రమలు-వాణిజ్య రంగానికి చెందిన 11 ప్రాజెక్టులు, ఇంధన రంగంలో 7, పర్యాటక రంగంలో 3, ఐటీ, ఫుడ్ ప్రాసెసింగ్ రంగాల్లో ఒక్కోటి చొప్పున ప్రాజెక్టులు ఎస్ఐపీబీ ఆమోదం పొందాయి. మొత్తం 22 ప్రాజెక్టుల ద్వారా 30,899 మందికి ఉద్యోగ అవకాశాలు కలగనున్నాయి. కూటమి ప్రభుత్వంలో ఇప్పటి వరకూ జరిగిన ఎస్ఐపీబీ సమావేశాల్లో 109 ప్రాజెక్టులకు ఆమోదం లభించింది. ఇందులో పారిశ్రామిక రంగానికి చెందిన 46 ప్రాజెక్టులు, ఇంధన రంగానికి చెందిన 41 ప్రాజెక్టులు, పర్యాటక రంగలో 11, ఐటీ లో 7, ఫుడ్ ప్రాసెసింగ్ 4 పరిశ్రమలకు చెందిన పెట్టుబడులు ఎస్ఐపీబీ ఆమోదం పొందాయి. ఈ ప్రాజెక్టుల ద్వారా మొత్తంగా రూ.5,74,238 కోట్ల విలువైన పెట్టుబడులు వచ్చాయి. అలాగే 5,05,968 మందికి ఉద్యోగ అవకాశాలు దక్కనున్నాయి.

## సమీకృత ప్రణాళికతో పారిశ్రామిక ప్రాజెక్టులు

పారిశ్రామిక ప్రాజెక్టులకు సమీపంలో రహదారులు, పోర్టులు, ఎయిర్ పోర్టులు లాంటి మౌలిక సదుపాయాలతో పాటు ఆ ప్రాంతంలో ఎకనామిక్ యాక్టివిటీ పెరిగేందుకు చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులను ఆదేశించారు. భూములు ఇచ్చిన రైతులు, స్థానికులకు ప్రయోజనం కలిగితేనే వారు సంతోషంగా భూములు ఇవ్వగలుగుతారని సీఎం పేర్కొన్నారు. భూములు కేటాయించిన ప్రాజెక్టులు నిర్దేశిత గడువులోగా తమ ప్రాజెక్టు పూర్తి చేసేందుకు చర్యలు చేపట్టాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. పర్యాటక ప్రాజెక్టుల విషయంలోనూ సమీకృత ప్రణాళికల్ని అమలు చేయాల్సిందిగా సీఎం ఆదేశాలు జారీ చేశారు. కేవలం నిర్దేశిత ప్రాజెక్టుకు మాత్రమే పరిమితం కాకుండా అనుబంధంగా కార్యకలాపాలు వచ్చేందుకు అవకాశం కల్పించాలని సూచించారు. ప్రత్యేకించి సర్వీసు సెక్టార్ కూడా వచ్చేలా ప్రాజెక్టులను ఇంటిగ్రేట్ చేయాలని సీఎం అధికారులకు స్పష్టం చేశారు. పీపీపీ విధానంలో చేపట్టే పర్యాటక ప్రాజెక్టుల కోసం ప్రభుత్వ భూములను సేకరించి సిద్ధం చేసుకోవాలని అన్నారు. శ్రీశైలంలో దేవాలయంతో పాటు భారీ నీటి ప్రాజెక్టు కూడా ఉందని ఎక్కువ మంది పర్యాటకులను ఆకట్టుకునేందుకు ఆస్కారం ఉండేలా సమీకృత పర్యాటక ప్రాజెక్టులను ఏర్పాటు చేయాలన్నారు. అలాగే శ్రీశైలం రహదారి విస్తరణపైనా దృష్టి పెట్టాలని సీఎం సూచించారు. ఆతిథ్య రంగంలో కేవలం హెూటల్ గదులకు మాత్రమే పరిమితం కాకుండా అనుబంధ వినోద కార్యకలాపాలు, సేవల రంగానికి సంబంధించిన ప్రాజెక్టులు వచ్చేలా చూడాలన్నారు. మరో వైపు ప్రభుత్వ, ప్రైవేటు రంగాల్లో ఎంత మందికి ఉద్యోగాలను కల్పించామో వివరాలు తెలిసేలా ఎంప్లాయిమెంట్ పోర్టల్ రూపొందించాలని ముఖ్యమంత్రి ఆదేశించారు.

## 8వ ఎస్ఐపీబీ ఆమోదం పొందిన ప్రాజెక్టులు

1. ఫినామ్ పీపుల్ ప్రైవేటు లిమిటెడ్ - విశాఖలో రూ.205 కోట్లు పెట్టుబడి, 2500 ఉద్యోగాలు.
2. శ్రీజా మహిళా ప్రొడ్యూసర్ కంపెనీ- చిత్తూరులో రూ.282 కోట్లు పెట్టుబడి, 1400 ఉద్యోగాలు.
3. రెన్యూ వ్యోమన్ పవర్ లిమిటెడ్ - కర్నూలు, నంద్యాల జిల్లాల్లో రూ.1800 కోట్లు పెట్టుబడి, 380 ఉద్యోగాలు.
4. రెన్యూ విక్రమ్ శక్తి ప్రైవేట్ లిమిటెడ్ - కర్నూలు, నంద్యాల జిల్లాల్లో రూ.3600 కోట్ల పెట్టుబడి, 760 ఉద్యోగాలు.
5. జెఎస్ డబ్ల్యూ నియో ఎనర్జీ - కడప జిల్లాలో రూ.2000 కోట్ల పెట్టుబడి, 1380 ఉద్యోగాలు.
6. పీవీఎస్ రామ్మోహన్ ఇండస్ట్రీస్ - శ్రీకాకుళం జిల్లాలో రూ.204 కోట్లు పెట్టుబడి, 1000 ఉద్యోగాలు.
7. పీవీఎస్ గ్రూప్ - విజయనగరం జిల్లాలో రూ.102 కోట్ల పెట్టుబడి ,500 ఉద్యోగాలు.
8. ఆర్వీఆర్ ప్రైవేట్ లిమిటెడ్- నంద్యాల జిల్లాలో పంప్డ్ స్టోరేజి పవర్ ప్రాజెక్టు, రూ.4708 కోట్ల పెట్టుబడి, 1200 ఉద్యోగాలు.
9. ఐటీసీ హెూటల్స్ లిమిటెడ్ - విశాఖలో రూ.328 కోట్ల పెట్టుబడి, 1100 ఉద్యోగాలు.
10. లాన్సమ్ లీజర్స్ లిమిటెడ్ ఎంటర్టైన్మెంట్- విశాఖలో రూ.86 కోట్ల పెట్టుబడి, 720 ఉద్యోగాలు.
11. స్టార్ టర్న్ హెూటల్స్ ఎల్ఎల్ పీ- తిరుపతిలో రూ.165 కోట్ల పెట్టుబడి , 280 ఉద్యోగాలు.
12. గ్రీన్ ల్యామ్ లిమిటెడ్ - తిరుపతి నాయుడుపేట సెజ్ లో రూ.1147 కోట్ల పెట్టుబడి, 1475 ఉద్యోగాలు.
13. యాక్సెలెంట్ ఫార్మా - తిరుపతి శ్రీసిటీలో రూ.1358 కోట్ల పెట్టుబడి, 1770 ఉద్యోగాలు.
14. అగస్త్య ఎనర్జీ ఇండస్ట్రీస్ లిమిటెడ్ - కర్నూలు జిల్లాలో (సోలార్ సెల్, పీవీ మాడ్యూల్ ఉత్పత్తి), రూ.6933 కోట్ల పెట్టుబడి, 2138 ఉద్యోగాలు.
15. జెఎస్ డబ్ల్యూ ఏపీ స్టీల్ ప్లాంట్ - కడప జిల్లా స్టీల్ ప్లాంట్ రూ.4500 కోట్ల పెట్టుబడి( రెండు దశల్లో), 2500 ఉద్యోగాలు.
16. రెన్యూ ఫోటో వోల్టాయిక్ ప్రైవేట్ లిమిటెడ్- అనకాపల్లి జిల్లా(ఫోటో వోల్టాయిక్ ప్లాంట్) రూ.3700 కోట్ల పెట్టుబడి,లు,1200 ఉద్యోగాలు.
17. లారస్ ల్యాబ్స్ - అనకాపల్లి జిల్లా రాంబిల్లి వద్ద రూ.5630 కోట్ల పెట్టుబడి, 6350 ఉద్యోగాలు.
18. లులూ షాపింగ్ మాల్స్ ఇంటర్నేషనల్ లిమిటెడ్- విశాఖ, విజయవాడలలో రూ.1222 కోట్లు పెట్టుబడి, 1500 ఉద్యోగాలు.
19. ఏస్ ఇంటర్నేషనల్ - చిత్తూరు జిల్లా కుప్పంలో డైరీ యూనిట్ రూ.1000 కోట్ల పెట్టుబడి, 2000 ఉద్యోగాలు.
20. బ్రాండిక్స్ ఇండియా అపారెల్ సిటీ ఇండియా- అచ్యుతాపురం సెజ్ లో ఫుట్ వేర్, టాయ్స్ తయారికీ అనుమతి.
21. వీఎస్ఆర్ సర్కాన్ - శ్రీకాకుళం జిల్లాలో రూ.39 కోట్ల పెట్టుబడి, 246 ఉద్యోగాలు.
22. అవిశా ఫుడ్స్ అండ్ ఫ్యూయెల్స్ - కృష్ణా జిల్లా మల్లవల్లి పారిశ్రామిక పార్కులో రూ.500 కోట్ల పెట్టుబడి, 500 ఉద్యోగాలు.


## విలేకరులు కావలెను..

"ఎల్లో సింగం" తెలుగు దినపత్రికకు ఆంధ్రప్రదేశ్ లోని అన్ని జిల్లాలకు జిల్లా స్టాఫ్ రిపోర్టర్స్, అన్ని నియోజకవర్గాలకు ఆర్.సి ఇంచార్జ్ లు మరియు అన్ని మండలాలకు యంగ్ అండ్ డైనమిక్ రిపోర్టర్లు కావలెను..

చంద్రబాబు.. ఈ పేరు వింటేనే మనకు గుర్తొచ్చేది ఓ విజన్. ఓ నాయకుడిగా దూరదృష్టితో ఎప్పుడూ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో తీసుకెళ్లేలా నిరంతరం పరితపిస్తూ శ్రమిస్తుంటారు. ఆయనో విజనరీ లీడర్. అనుక్షణం కష్టపడే తత్వం ఆయన సొంతం. తెలుగు రాష్ట్రాల్లోనే కాదు.. జాతీయ రాజకీయాల్లోనూ ఆయనకంటూ ఒక ప్రత్యేక స్థానం ఉంది. ఇది కాదనలేని సత్యం. ఏడు పదుల వయస్సులోనూ అలుపెరుగని రాజకీయ నాయకుడు ఆయన. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజల అభ్యున్నతి కోసం ఆయన నడుస్తున్న బాట అందరికీ మేలుకొలుపు. చంద్రబాబు నాయుడు గారి నాయకత్వంలోనీ కొత్తగా కొలువుతీరిన ఎన్డీఏ కూటమి ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలు, ప్రజలకు అందిస్తున్న పథకాలు ఎప్పటికప్పుడు "ఎల్లో సింగం" దినపత్రిక మీకు అందించబడుతుంది.. రాష్ట్ర ప్రభుత్వానికి మా వంతు బాధ్యతగా రాష్ట్ర మంత్రి మండలి తీసుకునే నిర్ణయాలు, ప్రభుత్వ పథకాలను ఎప్పటికప్పుడు ప్రజలకు చేరవేసి ఆ పథకాలపై వారికి అవగాహన కల్పించి ప్రభుత్వంపై మంచి ఉద్దేశం కలిగించే విధంగా "ఎల్లో సింగం" ముందుకు వెళుతుంది. చంద్రబాబు నాయుడు గారి ఆశయాలు, ఆలోచనలు అనుగుణంగా మన రాష్ట్ర అభివృద్ధి కోసం "ఎల్లో సింగం" తో కలిసి ముందుకు వెళ్లాలనుకునే ఆసక్తి ఉన్న యువతీ, యువకులు మా దినపత్రికలో జాయిన్ అవ్వగలరు...

నిజాలను నిర్భయంగా వెలికితీసి, ప్రజలకు ప్రభుత్వానికి వారధిలాగా పనిచేసి, జర్నలిజం విలువలను కాపాడుతూ, తెలుగు ప్రజల లోగిళ్లలో, తెలుగు ప్రజల కోసం జర్నలిస్టుల గుండె చప్పుడుగా అమరావతి కేంద్రంగా దిగ్విజయంగా ప్రచురితమవుతున్న "ఎల్లో సింగం" దినపత్రిక కు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ లు, ఆర్.సి. ఇన్చార్జ్ లు మరియు అన్ని మండలా లకు యంగ్ అండ్ డైనమిక్ రిపోర్టర్లు కావలెను.

**మీరు పంపవలసినవి:**

1. బయోడేటా 2. ఆధార్ కార్డ్ 3. పాస్పోర్ట్ ఫోటో
4. గతంలో మీరు పని చేసినచో ఐడి కార్డ్

మీ వివరాలను ఈ క్రింది వాట్సప్ కు పంపగలరు: 99490 93032
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్: 99490 93032
మీ వివరాలను ఈ క్రింది మెయిల్ కు పంపగలరు..
Email Id: yellowsingamcbn@gmail.com
Website : https://www.yellowsingam.com



# సీమకు నిండు నూర్పు..

## సీఎం చంద్రబాబుని చిత్తశుద్ధి ఫలితం!”

- హంద్రీనీవా కాల్వలతో 6 లక్షల ఎకరాలకు సాగునీరు.. 33 లక్షల మందికి తాగునీరు
- ఎన్టీఆర్ కలను సాకారం చేసిన నేత చంద్రబాబు
- సీమ అంటే ఓట్ల రాజకీయం కాదు... అభివృద్ధే మా సంకల్పం
- నీటి కోసం కాకుండా, నీటి ద్వారా సీమకు భవిష్యత్తు!
- ఒక్క ఛాన్స్ అంటే డ్రామాలు కాదు... అభివృద్ధే మా ప్రామాణికత
- ప్రాజెక్ట్ పనులు పూర్తి చేయడమంటే సినిమా సెట్టింగ్ కాదు: మాకదే నిజం
- సుపరిపాలనకు తొలి అడుగు... సంక్షేమం కోసం బలమైన వేదిక
- ‘తెలంగాణతో పోరాటం కాదు.. నీటిపంచుకోవడమే ధర్మం
- సాగునీటి వినియోగదారులతో సమావేశంలో సీఎం చంద్రబాబు
- రికార్డు సమయంలో ప్రాజెక్టు పనుల పూర్తిలో భాగస్వామ్యమైన మంత్రులు, అధికారులకు అభినందన

**నందికొట్కూరు, జూలై 17(ఎల్లో సింగం) :** రాయలసీమకు నీళ్లిచ్చానన్న సంతృప్తిని జీవితంలో ఎప్పటికీ మరవలేనని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. చరిత్రలోనే ఇదొక శుభదినం అని తెలిపారు. హంద్రీనీవా పేజ్-1లో భాగంగా పూర్తైన కాల్వలకు నంద్యాల జిల్లా, మల్యాల పంపింగ్ స్టేషన్ నుంచి గురువారం నీటిని విడుదల చేశారు. అనంతరం జలహారతి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నీటి వినియోగదారులతో సమావేశమైన ముఖ్యమంత్రి వారిని ఉద్దేశించి ప్రసంగించారు.

### సీమ కరవు, కష్టాలు తెలిసిన వాణ్ని

సీమలో జన వనరులు పొంగేలా మనం చేస్తున్న గొప్ప ప్రయత్నంలో మరో అడుగు ముందుకేశామని ముఖ్యమంత్రి అన్నారు. సీమ దశను మార్చేది నీళ్లేనని స్పష్టం చేశారు. ‘నాలుగు సార్లు సీఎంగా నేను ఎన్నో కార్యక్రమాలు చేశాను. నేను ఈ ప్రాంతంలోనే పుట్టి , పెరిగాను. సీమ కరువు, కష్టాలు తెలిసిన వాణ్ని. ఆనాడు అనంతపురం జిల్లాలో వేరుశెనగ పంట ఎండిపోతే రైతులకు ఇన్పుట్ సబ్సిడీ ఇచ్చాను. సీమలో కరువు వల్ల పశువులకు గడ్డి కూడా వేసుకోలేని పరిస్థితి నెలకొంటే వేరే ప్రాంతాల నుంచి గడ్డి తెచ్చి ఆ పశువులను కాపాడాం. ఒకప్పుడు రాయలసీమ రాళ్లసీమగా, ఎడారిగా మారిపోతుందని..ఎవరూ కాపాడలేరని బాధపడే పరిస్థితి ఉంది. రాయదుర్గం ఎడారిగా మారుతుంటే వందల కోట్ల ఖర్చుతో అనేక కార్యక్రమాలు చేశాం’ అని సీఎం అన్నారు.

### సీమ చరిత్రను తిరగరాసిన వ్యక్తి ఎన్టీఆర్

ఎన్టీఆర్ కరువు సీమ చరిత్రను తిరగరాశారని సీఎం అన్నారు. అప్పట్లో కొందరు సీమకు నీరు రావన్నారని మరికొందరు రాజకీయాలు చేశారని మండిపడ్డారు. ‘ఆనాడు హంద్రీనీవా, గాలేరి నగరి, తెలుగుగంగ ప్రాజెక్టులకు శ్రీకారం చుట్టిన మహోన్నత నేత ఎన్టీఆర్ . ఆనాటి ప్రధాని ఇందిరాగాంధీ సమక్షంలో జరిగిన చర్చలో నా సీమకు నీరిచ్చాకే చెన్నైకి నీరు ఇస్తానని తేల్చి చెప్పారు. 1995లో నేను ఉరవకొండలో హంద్రీనీవాకు శ్రీకారం చుట్టాను. అందరూ అసాధ్యం అనుకున్నారు. కాల్వలు వెడల్పు చేయకపోతే చివరి భూములకు నీరు అందదనే ఉద్దేశంతో 2024లో ముఖ్యమంత్రిగా బాధ్యతలు తీసుకున్న వెంటనే రూ.3,890 కోట్లు విడుదల చేశాను. 100 రోజుల్లో పనులు పూర్తి చేసి పంప్ లు ఆన్ చేశాం. మరో 15 రోజుల్లో చివరి వరకూ నీళ్లిచ్చి అన్ని చెరువులు నింపే బాధ్యత నేను తీసుకుంటా’ అని సీఎం చంద్రబాబు చెప్పారు.

### ఇదీ ...సీమపై మా కమిట్ మెంట్

హంద్రీనీవా ఫేజ్-2 కూడా పూర్తయితే 6 లక్షల ఎకరాలకు సాగు నీరు అందుతుందని ముఖ్యమంత్రి వివరించారు. దీన్ని కూడా త్వరలోనే పూర్తి చేస్తామని, ఇది రాయలసీమపై టీడీపీకి ఉన్న కమిట్ మెంట్ అని అన్నారు. ‘3,850 క్యూసెక్కుల నీరు అంటే దాదాపుగా 4 టీఎంసీల నీరు ఈ కాల్వ ద్వారా తీసుకెళ్లవచ్చు. 40 టీఎంసీల నీరు తీసుకెళ్లేందుకు అవకాశం వచ్చింది. ఈ శుభ సందర్భంలో రైతన్నలకు శుభాకాంక్షలు తెలుపుతున్నాను. అలాగే మంత్రులు, ప్రజా ప్రతినిధులు, ఇరిగేషన్ అధికారులు, నిర్మాణ సంస్థలకు అభినందనలు. %+ూాణ జీూదీ-ాచీణ దీ×+ జూచీ+=ూఖూాు×ూచీూ% చెబుతున్నాను. ఎవరైనా ఒక మంచి పని చేస్తే దాన్ని మనం గుర్తించాలి. మీ అందరి పట్టుదల, కృషి, చిత్తశుద్ధి వల్లే ఇది సాధ్యమైంది. సీమ చరిత్రలో 6 లక్షల ఎకరాలకు నీరు ఇస్తామని ధైర్యంగా చెబుతున్నాం. కర్నూలు జిల్లాలో కృష్ణగిరి, పత్తికొండ, అనంతపురంలో జీడిపల్లి రిజర్వాయర్ నింపుతాం’ అని వివరించారు.

### త్వరలో హంద్రీనీవా ఫేజ్ 2 పూర్తి చేస్తాం

త్వరలో హంద్రీనీవా ఫేజ్ 2 పనుల పూర్తి చేసి సత్యసాయి జిల్లాలో ఉన్న మారాల, గొల్లపల్లి, చెర్లోపల్లి రిజర్వాయర్లు, అన్నమయ్య జిల్లాలో ఉన్న శ్రీనివాసాపురం, అడివిపల్లి రిజర్వాయర్లను నింపుతామని సీఎం చంద్రబాబు ఉద్ఘాటించారు. ‘నాకు సవాళ్లు కొత్త కాదు. ఒక పని మొదలెడితే అది అయ్యేదాకా నిద్రపోను. అది నా లక్షణం. బెంగుళూరు నుంచి అనంతపురానికి కియాను రమ్మంటే నీరు లేకుండా ఎలా పరిశ్రమ పెట్టాలన్నారు. 8 నెలల్లో గొల్లపల్లి రిజర్వాయర్ , కాల్వలు పూర్తి చేసి కియా మోటార్ పరిగెత్తించాను’ అని ముఖ్యమంత్రి తెలిపారు.

### 6 లక్షల ఎకరాలకు సాగు... 33 లక్షల మందికి తాగునీరు

హంద్రీనీవా కాల్వల విస్తరణతో నెలకు 4.27 టీఎంసీల చొప్పున 4 నెలల కాలంలో అదనంగా 17 టీఎంసీల నీటిని తరలిస్తామని సీఎం స్పష్టం చేశారు. దీంతో భూగర్భ జలాలు కూడా పెరుగుతాయని అభిప్రాయపడ్డారు. ‘ఫేజ్ 1 ద్వారా కర్నూలు జిల్లాలో 77,094 ఎకరాలు, నంద్యాల జిల్లాలో 2,906 ఎకరాలు, అనంతపురం జిల్లాలో 1,18,000 ఎకరాలకు మొత్తంగా 1,98,000 ఎకరాలకు నీరు అందుతుంది. ఫేజ్ 2తో అనంతపురం జిల్లాలో మరో 33,617 ఎకరాలు, సత్యసాయి జిల్లాలో 1,93,383 ఎకరాలు, కడప జిల్లాలో 37,500 ఎకరాలు, చిత్తూరు జిల్లాలో 1,40,000 ఎకరాలు... మొత్తం 4,04,500 ఎకరాలకు సాగునీరు అందుతుంది. రెండు దశలు పూర్తి చేసి...ఉమ్మడి కర్నూలు, అనంతపురం, కడప, చిత్తూరు జిల్లాల్లో మొత్తం 6 లక్షల ఎకరాలకు నీరు  అందిస్తాం. 33 లక్షల మందికి తాగునీటి సరఫరాకు అవకాశం కల్పించామంటే ఇది నా జీవితంలో మర్చిపోలేను. నందికొట్కూరులో నుంచి హంద్రీనీవా నీటిని చిత్తూరుకు తీసుకెళ్తానంటే కొందరు ఎగతాళి చేశారు. ఎన్టీఆర్ కలను తెలుగుదేశం పార్టీ నెరవేర్చింది’ అని సీఎం చెప్పారు.

### ఒక్క ఛాన్స్ ఇస్తే బాదుడు, నరుకుడే

ఒక నేత ఒక్క ఛాన్స్ అన్నందుకు ప్రజలు అందరూ ఏమారారని, ఒక్కఛాన్స్ ఇస్తే బాదుడే బాదుడు, నరుకుడే నరుకుడు అన్నాడని ముఖ్యమంత్రి ఎద్దేవా చేశారు. ‘రాజకీయాల్లో కొన్ని విలువలు ఉంటాయి. నేను 45 ఏళు ్లగా రాజకీయాల్లో ఉన్నారు. నేను ఎప్పుడు ముఖ్యమంత్రి అయినా ఒక ప్రాజెక్టు కట్టాలి, ఇండస్ట్రీ తేవాలి. రోడ్డు వేయాలి , యువతకు ఉద్యోగాలు కల్పించాలి, జీవన ప్రమాణాలు పెంచాలని ఆలోచించాను. 2014- 19 మధ్య సీమ ప్రాజెక్టులకు రూ.12,500 కోట్లు ఖర్చు పెట్టాం. కొందరు సీమ గురించి మాట్లాడతారు. కుల, మతాలను రెచ్చగొడతారు. గత ఐదేళ్లలో కనీసం రూ. 2 వేల కోట్లు కూడా ఖర్చు చేయలేదు. ఎవరు సీమకు మంచి చేశారో ప్రజలు అర్థం చేసుకోవాలి‘ అని సీఎం సూచించారు.

### ప్రాజెక్టులు నింపడమంటే సినిమా సెట్టింగ్ కాదు

‘2018లో హంద్రీనీవా కాల్వ వెడల్పు చేసి 3,850 క్యూసెక్కుల నీరు వెళ్లేందుకు టెండర్లు పిలిచానని, ఇంతలో ప్రభుత్వం మారి టెండర్లు క్యాన్సిల్ రద్దు చేసింది సీఎం గుర్తు చేశారు. ‘3,800 క్యూసెక్కులు కాదు ఏకంగా 10 వేల క్యూసెక్కులు నీరు తీసుకెళ్తామని గొప్పలు చెప్పారు. చివరకు రూ.10 పైసలు కూడా ఈ ప్రాజెక్టుకు ఖర్చు చేయలేదు. కుప్పంలో పెద్ద డ్రామా చేశారు. కాల్వల్లో చుక్క నీరు లేదు. సినిమా సెట్టింగ్ వేశారు. షూటింగ్ మొదలెట్టారు. నీరు వచ్చినట్టు ట్రాక్టర్లు తెచ్చారు. వాళ్లు వెళ్లిపోగానే నీరు ఆగిపోయింది. ఈ డ్రామాలు మనకు అవసరం లేదు’ అని సీఎం అన్నారు.

### ఈ ఏడాది కుప్పానికి - వచ్చే ఏడాది తిరుపతికి నీరు

రాష్ట్రంలో ప్రాజెక్టులన్నీ పూర్తి చేసిన ఘతన తెలుగుదేశంపార్టీది అయితే...వాటిని చెడగొట్టిన పాపం వైసీపీదేనని సీఎం విమర్శించారు. ‘హంద్రీనీవా,పోతిరెడ్డి పాడు, ముచ్చుమర్రి, గండికోట సహా అన్ని ప్రాజెక్టులను మనమే ముందుకు తీసుకెళ్తాం. నదుల అనుసంధానం నా జీవిత ఆశయం. ఈ ఏడాది మనకు సకాలంలో వానలు పడలేదు. దీనివల్ల ఇబ్బందులు వచ్చాయి. కర్ణాటక, మహారాష్ట్రలో పడిన వానలతో జూలైలోనే శ్రీశైలానికి నీరు వచ్చింది. కాల్వలకు నీరు వదిలాం. రాష్ట్రానికి జీవనాడి అయిన పోలవరం పూర్తి చేసి నదుల అనుసంధానం చేసుకోగలిగితే రాష్ట్రానికి కరువు రాదు. పట్టిసీమతో సాగర్ నుంచి వచ్చే నీటిని శ్రీశైలంలో పొదుపు చేసి కృష్టాడెల్టాకు నీరిచ్చాం. 120 టీఎంసీల నీరు సీమకు వదిలాం. సీమలో ఉండే అన్ని జలాశయాలు కళకళలాడుతున్నాయి. ఈ సారి వర్షాకాలం కంటే ముందే జలాశయాల్లో నీరు ఉంది. రాబోయే రోజుల్లో సీమను రతనాల సీమగా మారుస్తామనే ధైర్యమొచ్చింది. శ్రీశైలం నుంచి ఒక కాల్వ ఎస్ ఆర్ బీసీ, ఇంకో కాల్వ ముచ్చు మర్రి , మరో కాల్వ మల్యాల హంద్రీనీవా వస్తుంది. ఎస్ఆర్ బీసీ నుంచి వచ్చేది నేరుగా బనకచర్ల వెళ్లి అక్కడి నుంచి తెలుగుగంగ ద్వారా సోమశిల , కందలేరుకు వెళ్తుంది. హంద్రీనీవా ఇక్కడి నుంచి అనంతపురం కలుపుతూ కర్నూలు జిల్లాలోని పత్తికొండ, ఆలూరు కి నీరిచ్చి నేరుగా చిత్తూరు గొల్లపల్లి, శ్రీనివాస పురం వరకు వెళు తుంది. పెన్నా నదిపై పీఏబీఆర్, మిడ్ పెన్నార్, చాగల్లు బ్యారేజ్ కానీ, ఆ కింద పైడిపాలెం, సీబీఆర్, సర్వారాయ్ సాగర్ వస్తాయి. ఇంకోవైపు నేరుగా నగరి, గాలేరుపైన గండికోట, అవుకు దానిపై మైలవరం వంటి ప్రాజెక్టులు వస్తాయి. భవిష్యత్ లో ఇక్కడి నీరు 600 కిలోమీటర్లలు ప్రయాణించి తిరుపతి వెళతాయి’ అని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.

### దేవుళ్లనూ అనుసంధానం..జలహారతి

శ్రీశైలం మల్లన్న దగ్గర నుంచి ప్రారంభమైన కృష్ణా జలాలు సాక్షాత్తు ఏడుకొండలవారి పాదాల చెంతకు వెళ్తాయని ముఖ్యమంత్రి అన్నారు. రైతుల కష్టాలు తీర్చడమే కాదు.... ఇద్దరు దేవుళ్లను కూడా అనుసంధానం చేసి జలహారతి ఇస్తున్నామని తెలిపారు.

తరువాయి 4లో..

# సీమకు నిండు నూర్పు..

## సీఎం చంద్రబాబుని చిత్తశుద్ధి ఫలితం!"

**3వ పేజీ తరువాయి...**

'రాజకీయాలు ఎప్పుడూ ఉంటాయి. ఎన్టీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు సీమకు నీరు ఇస్తానంటే ...ఆనాడు నాయకులు కృష్ణాకు నీరు నిలిపేసి మాకిమ్మన్నారు. బచావత్ అవార్డు ప్రకారం సీమకు నీరిచ్చిన ఏకైక నాయకుడు ఎన్టీఆర్. ఆ తర్వాత నన్నూ ఇబ్బందులు పెట్టారు. నాది మంచి సంకల్పం. ప్రజలకు గురించే ఆలోచిస్తాను. ఎవరెన్ని ఇబ్బందులు కలిగించినా , శాపాలు పెట్టినా, తిట్లు, బూతులు తిట్టినా మనసుకు చేరవు. క్లైమోర్ మైన్సే ఏమీ చేయలేకపోయాయని, అంతిమంగా ప్రజలు బాగుండాలని సీఎం ఆకాంక్షించారు.

### రాష్ట్రానికే మణిహారంగా రాయలసీమ

రాయలసీమ రతనాల సీమగా చేసే బాధ్యత ఎన్డీఏ ప్రభుత్వానిదని, రాష్ట్రానికే మణిహారంగా సీమను తయారుచేస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. 'ఒక పార్టీకి సీమ అంటే రాజకీయం , రక్తం. నాకు సీమ అంటే నీళ్లు, ప్రజల భవిష్యత్తు. పాదయాత్రలో రాయలసీమ డిక్లరేషన్ పై లోకేష్ చేసిన ప్రకటనను అమలు చేస్తాం. హార్టీకల్చర్‌కు సాగుతో తలసరి ఆదాయంలో కోనసీమను దాటేలా రాయలసీమ మార్చుతాం. సాగుకు ప్రాధాన్యం ఇస్తూనే పరిశ్రమల రంగాన్ని బలోపేతం చేస్తున్నాం. ఆటోమొబైల్, స్పేస్, డిఫెన్స్, ఏరోస్పేస్, డ్రోన్ సిటీ, గ్రీన్ ఎనర్జీ ప్రాజెక్టులను ఈ ప్రాంతంలో నెలకొల్పేలా అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నాం. డిల్లీ పర్యటనలో కూడా ఇవే అంశాలు చర్చించాము. ఓర్వకల్లు-లేపాక్షి మధ్య ఎలక్ట్రానిక్, డిఫెన్స్, ఏరో స్పేస్ పరిశ్రమలను తెస్తాం. కొప్పర్తి, ఓర్వకల్లు ఇండస్ట్రియల్ నోడ్‌ల కోసం రూ.5,000 కోట్లు ఖర్చు చేస్తున్నాం. కర్నూలు, ఓర్వకల్లు లో డ్రోన్ సిటీ వస్తే దేశానికి కావాల్సిన డ్రోన్స్ అన్నీ ఇక్కడే తయారవుతాయి. కర్నూలులో హైకోర్టు బెంచ్ తెస్తాం. కడపలో స్టీల్ ప్లాంట్ త్వరలో మొదలు పెడతాం' అని సీఎం చంద్రబాబు చెప్పారు.

### తెలంగాణతో జగడం అవసరం లేదు

నదీ జలాల విషయంలో ఢిల్లీలో జరిగిన తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రుల సమావేశంలో నీటి వివాదాలపై చర్చలు జరిగాయని, ఈ సందర్భంగా కొన్ని నిర్ణయాలు తీసుకున్నామని సీఎం చంద్రబాబు తెలిపారు. 'తెలంగాణతో గొడవలు పడాల్సిన అవసరం లేదు. రెండు రాష్ట్రాలు ఇచ్చిపుచ్చుకునే రీతిలో వ్యవహరించాలన్నదే నా కోరిక. గోదావరి బోర్డు హైదరాబాదులో.. కృష్ణా బోర్డు విజయవాడలో పెడుతున్నాము. శ్రీశైలం ప్లంజ్ పూల్ పనులకు మనమే డబ్బులిచ్చి పనులు చేస్తాం. అవసరమైతే గోదావరి నీళ్లు వాడుకోమని తెలంగాణకు చెప్పాను. నదుల అనుసంధానానికి సహకరించమని కోరాను. సముద్రంలోకి పోయే నీరు రెండు రాష్ట్రాలు వాడుకుంటే సీమ, తెలంగాణలో మెట్ట ప్రాంతాలు బాగుంటాయి. సమైక్యాంధ్రలో తొమ్మిదిన్నరేళ్లు సీఎంగా ఉన్నాను. పదేళ్లు విపక్షనేతగా ఉన్నాను. విభజన తర్వాత నవ్యాంధ్ర సీఎం అయ్యాను. నేను ప్రజల కోసం పనిచేస్తున్నాను. చిన్న చిన్న ఇబ్బందులకు భయపడిపారిపోను. మన రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నిలబెడతానని సీఎం తెలిపారు.

### సుపరిపాలనలో తొలి అడుగు వేశాం

2024 ఎన్నికల్లో ప్రజలు అద్భుత విజయం ఇచ్చారు. 93 శాతం స్ట్రైక్ రేటుతో గెలిపించారు. చెప్పినట్టే సంక్షేమం అందిస్తున్నాం. ఒకటో తేదీన పేదలకు ఠంచనుగా పింఛను అందిస్తున్నాం. అమ్మఒడి అందరికీ ఇస్తామని మోసం చేశారు. మేము ఎందరుంటే అందరికీ తల్లికి వందనం అని చెప్పాం. చెప్పినట్టే ఇచ్చి మాట నిలబెట్టుకున్నాం. ఎన్డీఏ రాగానే 207 అన్నా క్యాంటీన్లు ప్రారంభించి పేదలకు కడుపునిండా తిండిపెడుతున్నాం. త్వరలో అన్ని నియోజకవర్గాల్లో క్యాంటీన్లు పెడతాం. ఆగస్టు 20 లోగా ప్రతి స్కూల్లో టీచర్లను నియమించే బాధ్యత నాది. సుపరిపాలనలో తొలి అడుగు వేశాం. కేంద్రం వేయగానే రైతు భరోసా కింద రైతుల అకౌంట్లో డబ్బులేస్తాం. ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పిస్తాము. 9.5 లక్షల కోట్ల మేర పెట్టుబడులకు ఒప్పందం చేసుకున్నాం. వీటి ద్వారా 8.5 లక్షలమందికి ఉద్యోగాలు వస్తాయి. పిల్లలు బాగా చదువుకోవాలి. నిరుద్యోగ భృతి కూడా ఇస్తాం. హార్డ్ వర్క్ కాదు .

### రాజకీయాలకు రాయలసీమను వాడుకున్నారు

ఓట్ల రాజకీయాల కోసం కొందరు సీమను వాడుకున్నారని, కానీ టీడీపీ చిత్తశుద్ధితో సీమను అభివృద్ధి చేసిందని సీఎం అన్నారు. 'చరిత్రలో ఎవరూ ఇవ్వని విధంగా కేజీ మామిడి పంటకు ప్రభుత్వం తరపున రైతుకు రూ.4 ఇచ్చాం. కానీ గత మాజీ సీం అక్కడికి వెళ్లి వారి పార్టీ నేతకు చెందిన తోట నుంచి 5 ట్రాక్టర్లతో మామిడికాయలు తెచ్చి రోడ్లపై తొక్కించారు. ఇలాంటి వారికి రాజకీయాల్లో ఉండే అర్హత ఉందా? అజాత శత్రువు వివేకాను హత్య చేసి సాక్షిలో నారాసుర రక్తచరిత్ర అని రాశాడు. వాళ్లు చేసిన నేరాన్ని ముఖ్యమంత్రిపైన నెట్టగలిగాడంటే సామాన్యులు అతనికి లెక్కా? కర్నూలు జిల్లా ఆస్పత్రిలో సీబీఐని అడ్డుకుని ఎలా నాటకాలు ఆడారో మీరంతా చూశారు. ఇటీవల రౌడీషీటర్ ఇంటికి పరామర్శకు వెళ్లి హడావుడి చేశారు. ఇలాంటి వారితో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి' అని సీఎం చంద్రబాబు అన్నారు.

### నందికొట్కూరు అభివృద్ధి బాధ్యత నాది

రాయలసీమలో ప్రతి ఎకరాకు నీరిచ్చి కనీసం రెండు మెట్ట పంటలు వేసుకునే విధంగా చర్యలు తీసుకుంటామని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. 'వేదావతి ప్రాజెక్టు పనులు వేగంగా పూర్తి చేస్తాం. గోరకల్లు మరమ్మతులకు రూ. 90 కోట్లు మంజూరు చేస్తున్నాం. అలగనూరు జలాశయానికి రూ.36 కోట్లు విడుదల చేసి పూర్తి చేస్తాం. మిట్టూరులో లిఫ్ట్ ఇరిగేషన్ కింద కలవమందలపాడు, హంద్రినీవా సుజల స్రవంతి కెనాల్ నుంచి 19వ కిలోమీటర్ లో ఒక లిఫ్ట్ పెడితే 6 వేల ఎకరాలు సుభిక్షం అవుతుందని స్థానిక రైతులు చెప్పారు. దీని కోసం రూ. 60 కోట్లు విడుదల చేసి త్వరలో పనులు ప్రారంభిస్తాం. నియోజవర్గంలో ఒక మోడల్ స్కూల్, ఆస్పత్రిని నిర్మిస్తాం' అని సీఎం వరాలు కురిపించారు

# పరిశుభ్రతలో ఏపీ ముందంజ

## స్వచ్ఛ సర్వేక్షణ్‌లో ఏపీ కీర్తిపతాకం.. అవార్డులతో అంకితభావం: మంత్రి నారాయణ

- **ఐదు మున్సిపాలిటీలకు గౌరవం**
- **జీవీఎంసీ, రాజమండ్రికి ప్రత్యేక పురస్కారం**
- **సీఎం చంద్రబాబు పర్యవేక్షణే విజయానికి మూలం**
- **పారిశుద్ధ్య సిబ్బందికి మంత్రి నారాయణ అభినందన**
- **వివిధ కేటగిరీల్లో అవార్డులు దక్కించుకున్న ఏపీ మున్సిపాల్టీలు**
- **విజయవాడ, గుంటూరు, తిరుపతి, జీవీఎంసీ, రాజమండ్రి కార్పొరేషన్‌లకు అవార్డులు**
- **రాష్ట్రపతి చేతుల మీదుగా అవార్డులు అందుకున్న మంత్రి నారాయణ**



**న్యూఢిల్లీ, జూలై 17(ఎల్లో సింగం):**

ఆంధ్రప్రదేశ్ ను దేశంలోనే అత్యంత పరిశుభ్ర రాష్ట్రంగా మార్చాలనేది ముఖ్యమంత్రి చంద్రబాబు లక్ష్యం అన్నారు పురపాలక,పట్టణాభివృద్ధి శాఖ మంత్రి నారాయణ.ముఖ్యమంత్రి నిరంతర పర్యవేక్షణతోనే రాష్ట్రంలోని మున్సిపాల్టీలు మరోసారి స్వచ్ఛత అవార్డులు దక్కించుకున్నాయన్నారు. రాష్ట్రంలోని మునిసిపాలిటీలను డంపింగ్ యార్డ్ రహితంగా మార్చేలా ప్రణాళికాబద్ధంగా ముందుకెళ్తున్నామన్నారు. ఢిల్లీలోని విజ్ఞాన భవన్ లో స్వచ్ఛ సర్వేక్షణ్ 2024-2025 అవార్డుల ప్రదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ముఖ్య అతిథిగా హాజరయ్యారు. రాష్ట్రపతితో పాటు కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రి మనోహర్ లాల్,దేశంలోని వివిధ రాష్ట్రాల పట్టణాభివృద్ధి శాఖ మంత్రులు,అధికారులు హాజరయ్యారు. ఈసారి ఆంధ్రప్రదేశ్‌లోని ఐదు మున్సిపల్ కార్పొరేషన్‌లు వివిధ కేటగిరీల్లో స్వచ్ఛ సర్వేక్షణ్ అవార్డులు దక్కించుకున్నాయి. ఆయా కార్పొరేషన్ల అధికారులతో కలిసి మంత్రి నారాయణ రాష్ట్రపతి చేతుల మీదుగా అవార్డులు అందుకున్నారు.

దేశం మొత్తం మీద కేవలం 23 మున్సిపాల్టీలు మాత్రమే స్వచ్ఛ సూపర్ లీగ్ అవార్డులు దక్కించుకోగా వాటిలో మూడు మున్సిపాల్టీలు ఆంధ్రప్రదేశ్ నుంచే ఉన్నాయి.పదిలక్షల జనాభా దాటిన నగరాల్లో విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్,మూడు లక్షల నుంచి పది లక్షల జనాభా కలిగిన నగరాల్లో గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్, 50 వేల నుంచి మూడు లక్షల జనాభా కలిగిన కేటగిరీలో తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్ లు స్వచ్ఛ సూపర్ లీగ్ అవార్డులు

దక్కించుకున్నాయి.. గత మూడేళ్లలో ఒక్కసారైనా స్వచ్ఛ సర్వేక్షణ్ అవార్డుల్లో మొదటి మూడు స్థానాల్లో ఏదేని అవార్డు దక్కించుకోవడంతో పాటు 2024 - 25 ఏడాది లోపు మొదటి 20 స్థానాల్లో నిలిచిన నగరాలను స్వచ్ఛ సూపర్ లీగ్ అవార్డులకు ఎంపిక చేసారు...దీంతో స్వచ్ఛ అవార్డుల్లో ఎప్పుడూ ముందంజలో ఉండే ఇండోర్,సూరత్,నవీ ముంబయి నగరాల వరుసలో విజయవాడ,గుంటూరు,తిరుపతి కూడా వచ్చి చేరాయి.

ఇక మినిస్టీరియల్ అవార్డు స్పెషల్ కేటగిరీలో సఫాయి మిత్ర సురక్షిత నగరాల్లో గ్రేటర్ విశాఖపట్నం మునిసిపల్ కార్పొరేషన్ ప్రథమ స్థానంలో నిలిచింది. ఇక మినిస్టీరియల్ అవార్డుల్లో రాష్ట్ర స్థాయిలో రాజమండ్రి మునిసిపల్ కార్పొరేషన్ల అవార్డు దక్కించుకుంది.

ఈ సందర్భంగా మంత్రి నారాయణ మాట్లాడుతూ.. ఆంధ్రప్రదేశ్‌కు స్వచ్ఛ సర్వేక్షణ్ అవార్డులు రావడం మున్సిపల్ శాఖ పనితీరుకు నిదర్శనం, ఎంతో గర్వకారణం అని తెలిపారు.

అవార్డులు రావడానికి కారణమైన అధికారులు, పారిశుద్ధ్య సిబ్బందిని మంత్రి నారాయణ అభినందించారు. భవిష్యత్తులో అన్ని మునిసిపాలిటీలు పోటీతత్వంతో పనిచేసి మరిన్ని అవార్డులు దక్కించుకునేందుకు కృషి చేయాలని సూచించారు.

## ఫ్యాక్షన్ బారిన బాధితులకు

# అండగా ఉంటా: మంత్రి లోకేష్

- మృత్యుంజయుడిని ఆశీర్వదించిన లోకేష్
- చదువులో రత్నం కావాలని ఆకాంక్ష
- కక్షసాధకుల చేతిలో కుటుంబం నాశనం... లోకేష్ మాటల్లో మానవీయత మిళితం
- ధర్మవరం బాధిత కుటుంబానికి నిలువెత్తు భరోసా
- అప్పట్లో చంద్రబాబు, ఇప్పుడు లోకేష్.. వరుసగా అండగా టీడీపీ
- ఉండవల్లి నివాసానికి పిలిపించుకుని మాట్లాడిన మంత్రి లోకేష్
- టీడీపీ నేతల చిత్తశుద్ధి మరోసారి వెల్లడైన రోజు



**ఉండవల్లి, జూలై 17(ఎల్లో సింగం):** రాయలసీమలో ఫ్యాక్షన్ బారినపడి నష్టపోయిన కుటుంబాలకు అండగా ఉంటా నని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ భరోసా ఇచ్చారు. బాధిత కుటుంబాలను గురువారం ఉండవల్లి నివాసానికి పిలిపించుకుని మాట్లాడిన మంత్రి లోకేష్ వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ఉమ్మడి అనంతపురంజిల్లా ధర్మవరం నియోజకవర్గం కామిరెడ్డి పల్లికి చెందిన దాసరి (బోయ) నరసింహులు టీడీపీలో మొదటినుంచి క్రియాశీలకంగా పనిచేస్తున్నారు. దీంతో కక్షగట్టిన ప్రత్యర్థులు దారికాచి 2011లో ద్విచక్రవాహ సంపై వెళ్తున్న నరసింహులు సహా అతని కుమారుడు, కుమార్తెను దారుణంగా హత్యచేయడం అప్పట్లో సంచ లనం సృష్టించింది. ఫ్యాక్షన్ బారిన పడి నరసింహులు కుటుంబం ఎంతో నష్టపోయింది. అప్పట్లో పార్టీ అధినేత చంద్రబాబు ఆ కుటుంబానికి అండగా నిలిచారు. ఇప్పుడు మృతుడి కుటుంబ సభ్యులను ఉండవల్లి నివాసానికి ఆహ్వానించిన మంత్రి నారా లోకేష్.. వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. అన్ని విధాల అండగా ఉంటానని హామీ ఇచ్చారు.

**మృత్యుంజయుడికి ఆప్యాయంగా పలకరింత**

ఆనాటి ఫ్యాక్షన్ హత్యా ఘటనలో రెండు నిలల చిన్నారి మృత్యుంజయుడిగా బయటపడ్డాడు. సదరు బాలుడిని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ అప్యాయంగా పలకరించారు, చదువు వివరాలు అడిగి తెలుసుకున్నారు. బాగా చదువుకుని ఉన్నతస్థాయికి వెళ్లాలని, తాను కుటుంబానికి అన్ని విధాల అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. ఉండవల్లి నివాసానికి పిలుపించుకుని తమ యోగక్షేమాలు వాకబు చేయడం పట్ల బోయ నరసింహులు కుటుంబసభ్యులు మంత్రి నారా లోకేష్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

# శాంతి భద్రతల పరిరక్షణే లక్ష్యం

## మచిలీపట్నంలో అత్యాధునిక పోలీస్ శిక్షణా కేంద్రానికి శంకుస్థాపన

- 46 ఎకరాల్లో రూ.32 కోట్ల వ్యయంతో కేంద్ర నిర్మాణం
- సైబర్ నేరాల నియంత్రణకు ప్రత్యేక శిక్షణా ఏర్పాట్లు
- మరైన్ పోలీస్ స్టేషన్ పునరుద్ధరణకు చర్యలు
- పురుషులు, మహిళలకు వేర్వేరు శిక్షణా వసతులు
- జిల్లా గర్వంగా నిలిచే కేంద్రంగా మచిలీపట్నం
- పోలీసుల శిక్షణకు పింగళి వెంకయ్య, పట్టాభి పేర్లు భవనాలకు
- లక్ష సీసీ కెమెరాలతో పోలీస్ వ్యవస్థ పటిష్టం
- డ్రగ్స్, గంజాయి రవాణా నిరోధానికి టెక్నాలజీ వినియోగం
- కరగ్రహారంలో భూమిపూజ నిర్వహించిన హెూం మంత్రి వంగలపూడి అనిత

**కరగ్రహారం/మచిలీపట్నం, జూలై 17(ఎల్లో సింగం):** రాష్ట్రంలో శాంతి భద్రతల పరిరక్షణే లక్ష్యంగా పోలీసు శాఖలో అత్యాధునిక మౌలిక వసతుల కల్పనకు రాష్ట్ర ప్రభుత్వం పటిష్ట చర్యలు చేపడుతోందని రాష్ట్ర హెూం, విపత్తుల నిర్వహణ శాఖామంత్రి వంగలపూడి అనిత పేర్కొన్నారు. గురువారం మధ్యాహ్నం రాష్ట్ర హెూం మంత్రి, రాష్ట్ర గనులు భూగర్భవనరులు ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర, ఏపీఎస్ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణరావు, ప్రభుత్వ విప్, గన్నవరం నియోజకవర్గ శాసనసభ్యులు యార్లగడ్డ వెంకట్రావు, గుడివాడ, పామర్రు నియోజకవర్గాల శాసనసభ్యులు వెనిగండ్ల రాము, వర్ల కుమార్ రాజా, ముడా చైర్మన్ మట్టా ప్రసాద్, రాష్ట్ర గిడ్డంగుల కార్పొరేషన్ చైర్మన్ రావి వెంకటేశ్వరరావు ఇతర ప్రజా ప్రతినిధులు, ఏలూరు రేంజ్ ఐజీ అశోక్ కుమార్, జిల్లా ఎస్పీ ఆర్ గంగాధరరావు తదితరులతో కలిసి మచిలీపట్నం మండలం, కరగ్రహారం గ్రామంలో జిల్లా పోలీస్ శిక్షణా కేంద్రం నిర్మాణానికి భూమి పూజ నిర్వహించి శంకుస్థాపన శిలాఫలకాన్ని ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా హెూం మంత్రి మాట్లాడుతూ ఎందరో మహానుభావులకు పుట్టినిల్లు, కళా సంస్కృతులకు నిలయమైన కృష్ణా జిల్లాలో పోలీసు శిక్షణ కేంద్రం ఏర్పాటులో భాగస్వామ్యం కావడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. గతంలో మచిలీపట్నం పోర్టు నిర్మాణ ప్రాంతంలో ఉన్న పూర్వ శిక్షణ కేంద్రం స్థలాన్ని మారిటైం బోర్డు తీసుకోవడం, దానికి ప్రతిఫలంగా వారు కరగ్రహారంలో కేటాయించిన 30 ఎకరాలకు ప్రభుత్వ సహకారంతో మిగిలిన భూమిని సేకరించి దాదాపు 46 ఎకరాలలో ఏర్పాటవుతున్న ఈ విధమైన పోలీస్ శిక్షణా కేంద్రం రాష్ట్రంలో ఎక్కడా లేదని పేర్కొంటూ ఈ కేంద్రాన్ని అత్యాధునిక వసతులతో తీర్చిదిద్దుతామన్నారు. రాష్ట్ర పునర్విభజన అనంతరం ఇప్పటివరకు రాష్ట్రంలో సరియైన పోలీసు శిక్షణ కేంద్రాలు లేవని, అందుకు 2014%-%19 టిడిపి ప్రభుత్వ హాయంలో శిక్షణ కేంద్రం ఏర్పాటు ప్రతిపాదనలు సిద్ధం చేశామని, అయితే తర్వాతి ప్రభుత్వ నిర్లక్ష్యంతో అది ముందుకు సాగలేదన్నారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రాష్ట్రంలో శాంతి భద్రతల పరిరక్షణే లక్ష్యంగా పోలీసు శాఖలో మౌలిక వసతుల కల్పనకు చర్యలు చేపట్టిందన్నారు. పోలీసు వ్యవస్థను పటిష్టం చేసేందుకు రాష్ట్రవ్యాప్తంగా లక్ష సీసీ కెమెరాలు ఏర్పాటు, నేరాలు, గంజాయి వంటి మత్తు పదార్థాలను అరికట్టేందుకు డ్రోన్ సాంకేతిక పరిజ్ఞానం వినియోగం వంటి చర్యలతో నేరాలు ఘోరాలు జరగకుండా నిరంతర చర్యలు చేపడుతున్నామని, అందుకు ప్రజలు కూడా పోలీసులకు సహకారం అందించాలని కోరారు. ప్రస్తుత రోజుల్లో సైబర్ నేరాలు అధికమైపోతున్నాయని, వాటిని అరికట్టేందుకు కానిస్టేబుల్ స్థాయి నుంచి ఉన్నత స్థాయి అధికారుల వరకు ఈ కేంద్రంలో శిక్షణ ఇచ్చేలా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని, అదేవిధంగా మంత్రి కొల్లు రవీంద్ర అభ్యర్థన మేరకు ఈ ప్రాంతంలోని మెరైన్ పోలీసు స్టేషన్ను పునరుద్ధరిస్తామని మంత్రి తెలిపారు.



మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ రూ.32 కోట్ల వ్యయంతో 46 ఎకరాలలో ఏర్పాటు చేస్తున్న జిల్లా పోలీసు శిక్షణ కేంద్రం మచిలీపట్నం నగరానికి మణిహారమని పేర్కొన్నారు. శిక్షణ పొందేందుకు పురుషులు, మహిళలకు వేరువేరుగా ప్రత్యేక వసతులతో ఈ కేంద్రం రూపుదిద్దుకుంటుందన్నారు. అదేవిధంగా ఇదే ప్రాంతంలో ఎక్సైజ్ శాఖకు కూడా శిక్షణ కేంద్రాన్ని ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. త్వరలో పోర్టు నిర్మాణ పనులు పూర్తి చేస్తామని, ఈ నేపథ్యంలో తీర ప్రాంతంలో రవాణా సౌకర్యాలు ఉపయోగించుకుని గంజాయి, ఇతర మత్తు పదార్థాలు వంటివి రవాణా జరపకుండా నిఘా ఉంచేందుకు మెరైన్ పోలీస్ వ్యవస్థను పటిష్టం చేయాల్సిన అవసరం ఉందని అందుకు తగిన చర్యలు తీసుకోవాలని ఆయన ఈ సందర్భంగా హెూం మంత్రిని కోరారు. భావితరాలకు జిల్లా చరిత్ర తెలిపే విధంగా జిల్లా వాసులు స్వాతంత్ర్య సమరయోధులు జెండా రూపకర్త పింగళి వెంకయ్య, ఆంధ్ర బ్యాంకు వ్యవస్థాపకులు భోగరాజు పట్టాభి సీతారామయ్య, కృష్ణ పత్రిక వ్యవస్థాపకులు ముట్నూరి కృష్ణారావు, మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు వంటి ప్రముఖుల విగ్రహాల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామన్నారు.

ఏపీఎస్ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణరావు మాట్లాడుతూ మచిలీపట్నం నగరానికి చేరువలో నిర్మిస్తున్న పోలీసు శిక్షణ కేంద్రం ఏర్పాటుకు చర్యలు తీసుకున్నందుకు మంత్రి కొల్లు రవీంద్రను ఆయన అభినందిస్తూ రాష్ట్రంలో అత్యున్నత శిక్షణ కేంద్రంగా వెలుగొందాలని ఆకాంక్షించారు.

ముడా చైర్మన్ మాట్లాడుతూ రాబోయే రోజుల్లో ఈ ప్రాంతం దేశంలోనే గొప్ప పోలీసు శిక్షణ కేంద్రంగా వెలుగొందాలని, జిల్లాకు ఖ్యాతిని తెచ్చేలా ఈ శిక్షణ కేంద్రంలో నిర్మించబోయే భవనాలకు స్వాతంత్ర్య సమరయోధులు పింగళి వెంకయ్య, భోగరాజు పట్టాభి సీతారామయ్య వంటి జిల్లాకు చెందిన ప్రముఖుల పేర్లను పెట్టాలని కోరారు.

ఏలూరు రేంజ్ ఐజీ మాట్లాడుతూ రాష్ట్రంలో పోలీస్ శాఖకు సరైన శిక్షణ కేంద్రాలు లేవని, ప్రస్తుతం పోలీసు వ్యవస్థను పటిష్టం చేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఈ ప్రాంతంలో పోలీసు శిక్షణా కేంద్రం ఏర్పాటుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవడం అభినందనీయమన్నారు. ఈ శిక్షణ కేంద్రాన్ని అత్యాధునిక వసతులతో ఆదర్శ శిక్షణ కేంద్రంగా నిర్మిస్తామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం డ్రగ్స్ నియంత్రణ, పిల్లలు, మహిళల రక్షణపై ప్రత్యేక శ్రద్ధ పెట్టిందని, ఈ క్రమంలో రాష్ట్ర వ్యాప్తంగా లక్ష సీసీ కెమెరాలు ఏర్పాటుకు చర్యలు తీసుకున్నామని, గత సంవత్సరంలో ఏలూరు రేంజ్ ఆరు జిల్లాల్లో 23 వేలు, కృష్ణాజిల్లాలో 4 వేల సీసీ కెమెరాలు ఏర్పాటు చేశామని, ఈ సాంకేతిక పరిజ్ఞానంతో ఎన్నో క్లిష్టతర కేసులను చేదిస్తున్నట్లు తెలిపారు.

కార్యక్రమంలో అదనపు ఎస్పీ సత్యనారాయణ, ఏపీ పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ సీఈ వేణుగోపాల రాజు, ఎస్ఈ బి సంజయ్ సునీల్ కుమార్, ఈఈ జి శ్రీనివాసరావు, డీఈఈ వి వెంకటరెడ్డి, ఏఈఈ వై గోపి కృష్ణ, మచిలీపట్నం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కుంచె నాని, మాజీ మున్సిపల్ చైర్మన్ మోటమర్రి బాబా ప్రసాద్, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ గోపు సత్యనారాయణ, మచిలీపట్నం, గుడివాడ, అవనిగడ్డ డిఎస్పీలు చప్పిడి రాజా, ధీరజ్ వినీల్, టి విద్యశ్రీ, బందరు ఆర్డిఓ కే స్వాతి, కూటమి నాయకులు, పోలీసు అధికారులు, సిబ్బంది, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.


# అధినేతల ఆలోచనలకు అనుగుణంగా నడవాలి

**- చంద్రబాబు, పవన్ కళ్యాణ్ ఆదేశాలు పాటించాలి**
**- శ్రేణులకు ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ సూచన**
**- నాగాయలంకలో ఏఎంసీ చైర్మన్ ప్రమాణ స్వీకారం**

నాగాయలంక జులై 17::ఎల్లో సింగం న్యూస్

నాగాయలంక: అధినేతలు చంద్రబాబు, పవన్ కళ్యాణ్ ఆలోచనలకు అనుగుణంగా టీడీపీ, జనసేన శ్రేణులు నడవాలని అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ సూచించారు. గురువారం నాగాయలంకలో మార్కెట్ యార్డ్ ఆవరణలో దివి వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమం జరిగింది. నూతన చైర్మన్ కొల్లూరి వెంకటేశ్వరరావు వైస్ చైర్మన్ రాజనాల వీరబాబు, డైరెక్టర్లు బాధ్యతలు స్వీకరించారు. డిస్ట్రిక్ట్ అగ్రి ట్రేడ్ అండ్ మార్కెటింగ్ అధికారి నిత్యానందం పర్యవేక్షణలో ఏఎంసీ సెక్రటరీ ఎం.శ్రీనివాసరావు, సూపర్ వైజర్లు హరికృష్ణ, అలీం పాషా, యూడీసీ గంగాధరరావు పాలక వర్గంచే సంతకాలు చేయించారు. సభా వేదికపై చైర్మన్ వెంకటేశ్వరరావు, వైస్ చైర్మన్ వీరబాబు ప్రమాణ స్వీకారం చేశారు. ఏఎంసీ గౌరవ అధ్యక్షులైన ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ పాలకవర్గ డైరెక్టర్లతో ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో అభివృద్ధి, సంక్షేమ విషయంలో ప్రతి ఒక్కరికీ సంపూర్ణ సహకారం అందిస్తానని, అదే సమయంలో ఎవరైనా వ్యక్తిగత ప్రయోజనాల కోసం తప్పులు చేస్తే అలాంటి వారిని ఎట్టి పరిస్థితుల్లో సమర్థించేది లేదని స్పష్టం చేశారు. ఇసుక, మట్టి, బియ్యం వ్యవహారాలు ఏ పార్టీ వాళ్ళు చేసినా మద్దతు ఇచ్చేది లేదన్నారు. వైసీపీ హయాంలో ఐదేళ్ల సాగిన దాచుకో దోచుకో భావజాలంలోకి కూటమి నాయకులు వెళ్ళవద్దని సూచించారు. నాటి పాలకుల దోపిడీని, విధ్వంసకర పాలనకు విసుగు చెంది ప్రజలు ఈ నియోజకవర్గంలో అత్యధిక ఓట్ల మెజారిటీ విజయం అందించారని తెలిపారు. ప్రజలు కోరుకున్న మార్పు అందించవలసిన బాధ్యత తనపై ఉందన్నారు. వైసీపీ వాళ్ళ మాదిరిగా దోపిడీకి మద్దతు ఇస్తే ప్రజలు కోరుకున్న మార్పు రావడం ఎలా సాధ్యమని ప్రశ్నించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ మార్గదర్శకాలు, ఆలోచనలు, ఆదేశాలకు అనుగుణంగా కూటమి నాయకులు, కార్యకర్తలు ప్రతి ఒక్కరు శ్రమించాలని పిలుపునిచ్చారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి గ్రామంలోనూ కూటమి అభ్యర్థులు విజయ బావుటా ఎగరవేసేందుకు క్రమశిక్షణతో, అంకిత భావంతో పనిచేయాలని విజ్ఞప్తి చేశారు. గత టీడీపీ ప్రభుత్వంలో నాగాయలంక మార్కెట్ యార్డ్ ఆవరణలో గోడౌన్, వే బ్రిడ్జి నిర్మించినట్లు తెలిపారు. మొవ్వ ఏఎంసీ ద్వారా మాజేరులో భారీ గిడ్డంగి, కూచిపూడిలో రైతు బజారు, దివి ఏఎంసీ ఆధ్వర్యంలో చల్లపల్లిలో రైతు బజారు నిర్మించినట్లు తెలిపారు. లింకు రోడ్ల అభివృద్ధి చేసినట్లు తెలిపారు. గత ప్రభుత్వంలో పులిగడ్డ ఆక్విడెక్ట్, ఔట్ ఫాల్ స్లూయిజులు, సముద్రపు, నది కరకట్టల సమస్యలపై ఉద్యమించామని, కూటమి ప్రభుత్వం ఏర్పడిన తొలి ఏడాదిలోనే పులిగడ్డ ఆక్విడెక్ట్ రూ.కోటి పది లక్షలతో అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. ఔట్ ఫాల్ స్లూయిజుల పునర్ నిర్మాణానికి నిధుల సాధనకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. కరకట్టల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. ఈ సందర్భంగా అతిథులను, చైర్మన్ కొల్లూరి వెంకటేశ్వరరావు దంపతులను, వైస్ చైర్మన్ వీరబాబును, డైరెక్టర్లను నియోజకవర్గంలోని కూటమి నాయకులు, అధికారులు ఘనంగా సత్కరించి శు భాకాంక్షలు తెలిపారు. ఈ ప్రమాణ స్వీకార సభలో నియోజకవర్గ యువనాయకులు మండలి వెంకట్రామ్, టీడీపీ నియోజకవర్గ పరిశీలకులు కనపర్తి శ్రీనివాసరావు, ఏపీ అగ్నికుల క్షత్రియ కార్పొరేషన్ చైర్మన్ చిలకలపూడి పాపారావు, ప్రాజెక్టు కమిటీ చైర్మన్ దేవనబోయిన వెంకటేశ్వరరావు, టీడీపీ, జనసేన సీనియర్ నాయకులు బొబ్బా గోవర్ధన్, బచ్చు వెంకటనాథ్ ప్రసాద్, ఘంటసాల ఏఎంసీ చైర్మన్ తోట కనకదుర్గ, దివి ఏఎంసీ మాజీ చైర్మన్ మండవ బాలవర్ధిరావు, ఘంటసాల ఏఎంసీ మాజీ చైర్మన్ తుమ్మల చౌదరి బాబు, తెలుగు మహిళ జిల్లా అధ్యక్షురాలు తలశిల స్వర్ణలత, బీజేపీ జిల్లా నాయకులు జీవీ నగరాయలు, జనసేన జిల్లా కార్యదర్శులు గాజుల శంకరరావు, కొండవీటి సునీత, డీసీ చైర్మన్లు నిడమానూరు దిలీప్ కుమార్, బండ్రెడ్డి నాగ మల్లికార్జునరావు, మోపిదేవి ఎంపీపీ రావి దుర్గావాణి, ఏఎంసీ మాజీ చైర్మన్ మండవ బాలవర్ధిరావు, సర్పంచులు పైడిపాముల కృష్ణకుమారి, మండలి ఉదయ భాస్కర్, దిడ్ల జానకి రాంబాబు, ముప్పనేని రవిప్రసాద్, గొరుముచ్చు ఉమా, దున్నా రాజేష్, మాజీ ఎంపీపీలు బండే కనకదుర్గ, మోర్ల జయలక్ష్మి, ఆరు మండలాల నుంచి టీడీపీ, జనసేన, బీజేపీ మండల, గ్రామ అధ్యక్షులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.





## గంట్యాడ మండలంలో సుపరిపాలన తొలి అడుగు ఇంటింటికి కార్యక్రమం





విజయనగరం, గంట్యాడ 17ఎల్లో సింగం ప్రతినిధి

గంట్యాడ మండలం ఆర్. వసంత %ఆ%వసంత గ్రామాల్లో సుపరిపాలన తొలి అడుగు ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమంలో గంట్యాడ మండల పార్టీ అధ్యక్షులు కొండపల్లి భాస్కర్ నాయుడు పాల్గొన్నారు. గురువారం గ్రామాల్లోకి వచ్చిన మండల పార్టీ అధ్యక్షులు కొండపల్లి భాస్కర్ నాయుడు వందలాది మంది యువకులు, మహిళలు ఘన స్వాగతం పలికారు. అడుగడుగునా మహిళలు మంగళ హారతులు ఇచ్చి నీరాజనాలు పలికారు. టీడీపీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఇంటింటికి తిరిగిన భాస్కర్ నాయుడు గత ఏడాది కాలంగా తెలుగుదేశం ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలు చేసిన అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. ప్రభుత్వం ఇంకా చేయాల్సిన కార్యక్రమాల గురించి ప్రజలను అడిగి వివరాలు సేకరించారు. అనంతరం భాస్కర్ నాయుడు మాట్లాడుతూ ఎన్డీఏ కూటమి ఏడాది పాలన గతంలో ఎన్నడూ లేని విధంగా అత్యంత గొప్పగా సాగిందని పేర్కొన్నారు. తెల్లవారుజామునే ఇంటింటికి పెన్షన్ పంపిణీ చేసి తమకు తామే సాటిగా ప్రభుత్వం నిలిచిందన్నారు. గత ప్రభుత్వం కేవలం వెయ్యి రూపాయలు పెన్షన్ పెంచడానికి ఐదేళ్లు కాలయాపన చేసిందని, చంద్రబాబు మాత్రం పదవి చేపట్టిన ఉత్తర క్షణంలో 3000 పెన్షన్ 4000 కు 5000 పెన్షన్ 10000 కు 10000 పెన్షన్ 15 వేలకు పెంచి వృద్ధులు, వికలాంగులు, దివ్యాంగుల పట్ల తనకున్న అభిమానాన్ని చాటుకున్నారని వెల్లడించారు. ప్రతి నెల ఒకటో తేదీన అందరికీ పెన్షన్లు ఉద్యోగులకు జీతాలు ఇస్తున్న ఏకైక రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ మాత్రమేనని స్పష్టం చేశారు. అలాగే తల్లికి వందనం పేరుతో ప్రతి ఇంట్లోనూ పిల్లలందరికీ 15000 చొప్పున తల్లుల ఖాతాల్లో డబ్బులు జమ చేశారని తెలిపారు. రాష్ట్రంలో అన్ని ప్రాంతాల్లోనూ విరివిగా పరిశ్రమలు ఏర్పాటు చేసి యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నారని తెలిపారు. అమరావతి పోలవరం పూర్తిచేసి రాష్ట్రాన్ని సస్యశ్యామలం చేయనున్నారని తెలియజేశారు. గ్రామాల్లో పర్యటిస్తున్న తెలుగుదేశం పార్టీ నాయకుల పట్ల ప్రజలు చూపుతున్న ఆదరాభిమానాలు చంద్రబాబు ప్రభుత్వం సాధించిన విజయాలకు చిహ్నాలుగా నిలుస్తున్నాయని "భాస్కర్ నాయుడు" తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్టేట్ కొప్పుల వెలమ కార్పొరేషన్ డైరెక్టర్, క్లస్టర్ ఇంచార్జ్ అల్లు విజయ్ కుమార్, క్లస్టర్ ఇంచార్జ్ రంధి. చినరామ నాయుడు,. బూడి. అప్పలనాయుడు, మండల పార్టీ ఉపాధ్యక్షులు జి. శ్రీనివాస్ రావు, యూనిట్ ఇంచార్జ్, జి.పోలినాయుడు, బూత్ ఇంచార్జ్ లు ఆ గ్రామ కూటమి నాయకులు పాల్గొన్నారు.

## నారా లోకేష్ ను కలసిన కనపర్తి శ్రీనివాసరావు

అమరావతి:::జులై 17::ఎల్లో సింగం న్యూస్



తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి, అవనిగడ్డ నియోజక వర్గ పరిశీలకులు కనపర్తి శ్రీనివాసరావు రాష్ట్ర మంత్రి వర్యులు, తెలుగు దేశం పార్టీ యువ నాయకులు శ్రీ నారా లోకేష్ గురువారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా యువగళం పాదయాత్ర అనుభవాలతో కూడిన ది వాయిస్ ఆఫ్ పీపుల్ పుస్తకాన్ని లోకేష్ గారికి కనపర్తి శ్రీనివాసరావు బహుకరించారు.

## గోవా రాష్ట్ర గవర్నర్‌శ్రీ పూసపాటి అశోక్ గజపతి రాజురిని కలిసిన బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు పి.వి.ఎన్. మాధవ్



విజయనగరం ఎల్లో సింగం న్యూస్

గోవా రాష్ట్ర గవర్నర్ గా నియమితులైన శ్రీ పూసపాటి అశోక్ గజపతి రాజు గారిని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపిన బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు పి.వి.ఎన్. మాధవ్ ...

## స్టాక్ వెరిఫికేషన్ చేసిన ఎమ్మార్వో

నందిగామ ఎల్లో సింగం

నందిగామ మయూరి టాకీస్ సమీపంలో షాప్ నెంబర్ 45 రేషన్ దుకాణాన్ని తనిఖీ చేసిన ఎమ్మార్వో నూతక్కి సురేష్ బాబు ఐ వి ఆర్ ఎస్ కాల్స్ ద్వారా రేషన్ 50 శాతం మాత్రమే పంపిణీ జరిగిందని రేషన్ 50 శాతం మాత్రమే పంపిణీ జరిగిందని ఫిర్యాదు రావడంతో తనిఖీ చేపట్టారుస్టాక్ వెరిఫికేషన్ చేశానని స్టాక్ సక్రమంగానే ఉందని ఎటువంటి తేడా లేదని పోర్టబులిటీ ద్వారా 83% రేషన్ పంపిణీ జరిగిందని ఆయన తెలిపారు



## ప్రతినెలా ప్రసిద్ధ శైవ క్షేత్రమైన అరుణాచలంనకు 9 ప్రముఖ దేవాలయాలు సందర్శించినట్లుగా సూపర్ లగ్జరీ స్పెషల్ బస్సు

**అవనిగడ్డలి జులై 17::ఎల్లో సింగం న్యూస్**

ప్రయాణికుల ఆదరణతో ఏపీఎస్ ఆర్టీసీ అవనిగడ్డ డిపో నుండి ప్రతినెలా ప్రసిద్ధ శైవ క్షేత్రమైన అరుణాచలంనకు మరి 9 ప్రముఖ దేవాలయాలు సందర్శించినట్లుగా సూపర్ లగ్జరీ స్పెషల్ బస్సు నడపబడుతున్నది .కేవలం రూ.3000 రూపాయల ఛార్జీతో కాణిపాకం ,గోల్డెన్ టెంపుల్ ,అర్ధవీడు అరుణాచలం, విష్ణు కంచి, శివకంచి, కామాక్షమ్మ గుడి, తిరుత్తణి, శ్రీకాళహస్తిలిమొదలైన పుణ్యక్షేత్రాలు సందర్శించుకుని , దైవదర్శనం గావించుకొని వచ్చే విధంగా నాలుగు రోజులు యాత్రతో విజయవంతంగా నడపబడుతున్న అరుణాచలం స్పెషల్ బస్సు ఈ నెల అనగా ది.29/07/2025 న సాయంత్రం 05.00 గంటలకు బయలుదేరి రేపల్లె ,బాపట్ల, చీరాల మీదగా వెళ్ళును. కావున ప్రయాణికులు సీట్లు కావలసినవారు వెంటనే ఈ బస్సు నకు సీటు రిజర్వేషన్ చేయించుకోవలసినదిగా తెలియజేస్తున్నాము. ఫోన్ నెంబరు .7036335 079, ౦9199636586З0,9959225466. ను సంప్రదించవలసిందిగా కోరుచున్నాను.

## తీవ్రమైన ఆర్థిక సంక్షోభం నుండి సంక్షేమ ఫలాలు అందిస్తూ అభివృద్ధి వైపు రాష్ట్రాన్ని పరుగులు పెట్టించిన గొప్ప దార్శనికుడు శ్రీ నారా చంద్రబాబు నాయుడు - బండే శ్రీనివాసరావు

**కోడూరు జులై 17::ఎల్లో సింగం న్యూస్**

గత వైసిపి ప్రభుత్వం చేసిన అరాచక పాలన వలన రాష్ట్రం ఆర్థికంగా 20 సంవత్సరములు వెనక్కు వెళ్లిందని గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు ముఖ్యమంత్రి అయిన అనంతరం అవలంబించింది విధానాల వలన రాష్ట్రం ఆర్థికంగా పుంజుకుని అభివృద్ధి వైపు పరుగు పెడుతుందని ఇదే సందర్భంలో ఎన్నికలలో ఇచ్చిన హామీలైన సూపర్ సిక్స్ సంక్షేమ పథకాలను ప్రజలకు అందిస్తూ జనరంజకమైన పాలన సాగిస్తున్నారని కోడూరు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బండే శ్రీనివాసరావు అన్నారు.సుపరిపాలనకు తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా ఈరోజు కోడూరు మండలం జరుగువానిపాలెం గ్రామంలో స్థానిక నాయకులతో కలిసి ఇంటింటికి తిరుగుతూ కరపత్రాలు అందిస్తూ సంక్షేమ పథకాలు ఎలా అమలు అవుతున్నాయి మరియు ప్రధాన సమస్యలు ఏమిటి అని తెలుసుకొని వాటిని అధికారుల దృష్టికి తీసుకువెళ్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో వీరితోపాటు



కోడూరు టౌన్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పూత బోయిన శ్రీనివాసరావు, మందపాకల సాగునీటి సంఘం అధ్యక్షులు అప్పికట్ల రవీంద్రబాబు, విస్సంశెట్టి నాగ భాస్కర్ రావు ,బత్తిన ఏడుకొండలు, అప్పికట్ల సిలోన్ బాబు, కోట రత్నారావు విస్సంశెట్టి నెహ్రూ బాబు, మహమ్మద్ ఇమ్రాన్ అప్పికట్ల నరసింహ, బండే వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## ఇంద్రకంటి కాశి కుటుంబ సభ్యులకు ఏపీ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య పరామర్శ



**నందిగామ : ఎల్లో సింగం**

నందిగామ పట్టణం 9వ వార్డు ముక్కపాటి కాలనీ నందు గురువారం నాడు ఇంద్రకంటి కాశి మృతికి సంతాపం తెలియజేస్తూ, మున్సిపల్ చైర్ పర్సన్ శ్రీమతి మండవ కృష్ణకుమారి మరియు కూటమినేతలతో కలసి ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించి ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుని ప్రార్థిస్తూ, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి తన ప్రగాఢ సానుభూతి తెలియజేసిన ఏపీ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య

## గవర్నర్ స్థానానికే వన్నెతెచ్చే గొప్ప వ్యక్తి అశోక్ గజపతి రాజు :ఎన్డీఏ ప్రభుత్వం సమర్థుడైన వ్యక్తిని సరైన స్థానానికి ఎంపిక చేయడం తెలుగుజాతికే గర్వకారణం

**విజయనగరం తేదీ:17ఎల్లోసింగం న్యూస్**

లివిజయనగరం నగర పాలక సంస్థ పరిధిలోని 41 డివిజన్ సీనియర్ తెలుగుదేశం కార్యకర్త పెనుమత్స మణికంఠ రాజు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, పొలిట్ బ్యూరో సభ్యులు, మాజీ కేంద్రమంత్రి, మాజీ పార్లమెంట్ సభ్యులు పూసపాటి అశోక్ గజపతి రాజు ను గోవా రాష్ట్ర గవర్నర్ గా నియమించ డం చాలా ఆనందంగా ఉందని మణికంఠ రాజు అన్నారు. గురువారం విజయనగరం అశోక్ గజపతి రాజు బంగళాలో కలిసి దుస్సాల్వ కప్పి, పాదాభివందనం చేసి అభినందించారు ,అనంతరం ఎల్లో సింగం ప్రతినిధితో మాట్లాడారు. ఈసందర్భంగా రాజు మాట్లాడుతూ సీనియర్ నాయకుడి కి సముచిత స్థానం దక్కడంలో కీలక భూమిక పోషించిన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడికి ప్రత్యేక అభినందనలు తెలియజేస్తున్నట్లు తెలిపారు ,..41 డివిజన్ తెలుగుదేశం పార్టీ నాయకులు పార్టీ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు



## శృంగవరపుకోటలో ఎం ఎస్ ఎం ఈ పార్క్ కోసం నిరుద్యోగ యువత పోరాటం - అభివృద్ధికి నాంది కావాల్సిన ఉద్యమం





**విజయనగరం, కోటఎల్లో సింగం ప్రతినిధి**

ఈరోజు శృంగవరపుకోట నియోజకవర్గంలో వందలాది మంది నిరుద్యోగ యువత ఒక గొప్ప లక్ష్యంతో కూడిన ఉద్యమానికి శ్రీకారం చుట్టారు. "రావాలి ఎం ఎస్ ఎం ఈపార్క్ – కావాలి ఉద్యోగం", "వలసలకు చెక్ –పరిశ్రమలే సొల్యూషన్" అనే నినాదాలతో వారు శబ్దబలాన్ని వెలిగించారు.

**ఉద్యమ ముఖ్య లక్ష్యాలు:**

గ్రామీణ యువతకు స్థానికంగా జీవనోపాధి కల్పించడానికి ఎం ఎస్ ఎం ఈ పార్క్ అనివార్యం.

ఉన్నత విద్య పొందిన తర్వాత కూడా ఉద్యోగం కోసం వలస వెళ్తున్న యువతకు ఇది ఒక మార్గదర్శక ఉద్యమం.

ఈ ప్రాంతం రహదారుల వలయం, మౌలిక వసతుల దృష్టికోణంలో కూడా పరిశ్రమలకు అనుకూలంగా ఉంది.

**స్థానిక నాయకత్వానికి పిలుపు:**

ప్రజల ఆకాంక్షలను నిజం చేయాలంటే, ప్రజాప్రతినిధులు, నాయకులు ఈ ఉద్యమానికి అండగా నిలవాలి.

తెలుగుదేశం పార్టీ యువత విభాగం, కార్యకర్తలు ఈ ఉద్యమానికి సంఘీభావం తెలుపుతూ పూర్తిగా మద్దతు అందించాలని యువత కోరుతున్నారు.

## వెయిట్ లిఫ్టింగ్ లో మూడు స్వర్ణ పథకాలు గెలుచుకున్న క్రీడాకారిణి రెడ్డి భవాని

**విజయనగరం ::జులై 17::ఎల్లో సింగం న్యూస్**



ఇటీవల కజకిస్థాన్ లో జరిగిన ఏషియన్ యూత్ జూనియర్ వెయిట్ లిఫ్టింగ్ లో విజయనగరం జిల్లా కొండకరకాం గ్రామానికి చెందిన రెడ్డి భవాని మూడు స్వర్ణ పథకాలు గెలుచుకున్న సందర్భంగా ఈరోజు శ్రీ పూసపాటి అశోక్ గజపతి రాజు ను మరియు శాసనసభ్యురాలు పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతి రాజు ను కలవడం జరిగింది. ఈ సందర్భంగా క్రీడాకారిణి రెడ్డి భవానిని అభినందిస్తూ మూడు స్వర్ణ పథకాలు సాధించడం రాష్ట్రానికి మరియు దేశానికే గర్వకారణమని, ఇలా ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షించారు.



## నందిగామలో సీఎం సహాయ నిధి చెక్కుల పంపిణీ చేసిన ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య

**నందిగామ, జూలై 17, ఎల్లో సింగం**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య గారు తమ కార్యాలయంలో మున్సిపల్ చైర్‌పర్సన్ శ్రీమతి మండవ కృష్ణకుమారి మరియు కూటమి నాయకుల సమక్షంలో సీఎం సహాయ నిధి చెక్కులను 25 మంది లబ్ధిదారులకు 9,88,028 రూపాయల చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమం నందిగామ నియోజకవర్గంలోని ప్రజలకు ఆర్థిక సహాయం అందించడంలో ప్రభుత్వం చూపిస్తున్న నిబద్ధతకు నిదర్శనంగా నిలిచింది. సీఎం సహాయ నిధి పథకం ద్వారా, ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న వ్యక్తులకు వైద్యం, విద్య మరియు ఇతర అత్యవసర అవసరాల కోసం ఆర్థిక సహాయం అందించబడుతుంది. ఈ సందర్భంగా తంగిరాల సౌమ్య మాట్లాడుతూ, "ముఖ్యమంత్రి సహాయ నిధి పథకం పేదలకు ఒక వరం వంటిది. ఈ పథకం ద్వారా నందిగామ నియోజకవర్గంలోని అర్హులైన లబ్ధిదారులకు సహాయం



అందించడం ద్వారా వారి జీవన ప్రమాణాలను మెరుగుపరచడమే మా లక్ష్యం" అని అన్నారు.

# మహిళల భద్రతపై విస్తృత అవగాహన కార్యక్రమం -నందిగామ పోలీసుశాఖ

**నందిగామ ఎల్లో సింగం**

నందిగామలోని చైతన్య మహిళా డిగ్రీ కళాశాలలో ఈరోజు మహిళల కోసం ప్రత్యేక అవగాహన కార్యక్రమం జరగింది. ఈ కార్యక్రమం నందిగామ ఏసీపీ శ్రీ ఏ బి జి తిలక్ గారి ఆదేశాల మేరకు, నందిగామ సీఐ వై.వి.వి.ఎల్. నాయుడు మార్గదర్శనంలో, ఎస్ఐ అభిమన్యు నేతృత్వంలో ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో ప్రధానంగా కింది అంశాలపై విద్యార్థినులకు స్పష్టమైన అవగాహన కల్పించబడింది:

**సైబర్ నేరాలు:**

ఫేక్ ఇన్‌స్టాగ్రామ్, ఫేస్‌బుక్, వాట్సాప్ ఐడీల ద్వారా బ్లాక్‌మెయిల్, అశ్లీల ఫొటోలు వీడియోలతో బెదిరింపులు.

ఫేక్ లింకులు, క్ ఆర్ కోడ్లు ద్వారా డబ్బులు మోసం చేసే ఘటనలు.

ఓటీపీ, యూ పీ ఐ, పేమెంట్ యాప్‌ల మోసాలు, కస్టమర్ కేర్ పేరుతో ఫోన్ చేసి డేటా ఎత్తుకునే మోసాలు.

1930 నేషనల్ సైబర్ ఫ్రాడ్ హెల్ప్‌లైన్ నంబర్ గురించి, ఎలాంటి మోసు జరిగిన వెంటనే కాల్ చేయాలని సూచన.

**ఫేక్ కాల్ సెంటర్లు లింకులు:**

బ్యాంకు పేరు చెప్పి ఓటీపీ అడగడం.

రివార్డు గెలిచారని చెప్పి డబ్బులు తీసే పద్ధతులు.

ప్యాన్ కార్డు, ఆధార్, కే వై సీ అప్‌డేట్ పేరిట వచ్చే మోసాలపై హెచ్చరికలు.

**మహిళల భద్రత ఆత్మరక్షణ:**

కాలేజ్‌కు రాకపోకల సమయంలో అనుమానాస్పద వ్యక్తులు, వాహనాలు కనిపించినపుడు 112 నేషనల్ ఎమర్జెన్సీ నంబర్‌కు కాల్ చేయాలి.

షక్తి యాప్ ద్వారా తక్షణ సహాయం పొందే విధానం గురించి ప్రాక్టికల్ డెమో ఇచ్చారు.

ఈగల్ టీం స్పందన వేగం, మహిళలు వాటి సహాయాన్ని ఎలా పొందవచ్చో వివరించారు.

**మాదక ద్రవ్యాల వ్యసన ప్రభావం**

విద్యార్థులపై డ్రగ్స్ ప్రభావం ఎలా ఉంటుంది, నేరాలపట్ల ఆ మార్గం ఎలా నడిపించొచ్చో వివరించారు.అలాంటి పరిస్థితుల్లో పోలీసులను నమ్మాలి, సహాయానికి ముందుకు రావాలి అన్న సందేశం.మానవ సంబంధాలు %�డ% ఆత్మవిశ్వాసం:

తల్లిదండ్రుల ప్రాముఖ్యత, వారి మాటలు, దారి చూపే శక్తిగా ఉంటాయని స్పష్టం చేశారు.విద్య, ఆత్మవిశ్వాసం, మహిళా సాధికారత, నైతిక విలువలపై స్పష్టమైన మార్గదర్శనం చేశారు."మీరు ప్రత్యేకులు, మీరు శక్తివంతులు, మీరే మీ భవిష్యత్తు" అన్న స్పూర్తిదాయక సందేశంతో ముగింపు.ఈ కార్యక్రమంలో విద్యార్థినులు ఆసక్తిగా పాల్గొని, షక్తి యాప్‌ను డౌన్‌లోడ్ చేసి, సైబర్ నేరాలపై ముందుగానే అప్రమత్తంగా ఉండే నిబద్ధతను వ్యక్తం చేశారు. కొందరు విద్యార్థినులు తమకు జరిగిన చిన్న చిన్న మోసాల వివరాలను కూడా పోలీసు అధికారులతో పంచుకున్నారు. ఈ అవగాహన కార్యక్రమాన్ని నందిగామ పోలీసు శాఖ ఎంతో బాధ్యతగా నిర్వహించి, మహిళల భద్రతపై ప్రజల్లో విశ్వాసం పెంపొందించేందుకు ముందడుగు వేసింది.



# నందిగామలో ఆషాడ మాస సారె కార్యక్రమంలో ఏపీ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య

**నందిగామ, జులై 17, ఎల్లో సింగం**

నందిగామ పట్టణంలోని సీఎం రోడ్డు భగవాన్ శ్రీ సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన ఆషాడ మాస సారె కార్యక్రమం అత్యంత వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య మున్సిపల్ చైర్ పర్సన్ శ్రీమతి మండవ కృష్ణకుమారి, కూటమి నేతలు మరియు కమిటీ సభ్యులతో కలిసి పాల్గొన్నారు.శ్రీ సత్యసాయి సేవా సమితి ద్వారా నిర్వహించబడే ఈ కార్యక్రమం, భగవాన్ శ్రీ సత్యసాయి బాబా బోధనలైన "లవ్ ఆల్, సర్వ్ ఆల్" (అందరినీ ప్రేమించండి, అందరికీ సేవ చేయండి) సూత్రాన్ని పాటిస్తూ, సమాజ సేవ మరియు ఆధ్యాత్మిక సాధనను ప్రోత్సహిస్తుంది. ఆషాడ మాస సారె కార్యక్రమం సందర్భంగా, సమితి సభ్యులు నందిగామలోని అవసరమైన వారికి సారెలు, ఇతర అవసరమైన సామగ్రిని పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య పాల్గొని, సేవా కార్యక్రమాలను పర్యవేక్షించి, సమితి సభ్యుల సేవా తత్పరతను ప్రశంసించారు.తంగిరాల సౌమ్య మాట్లాడుతూ, "శ్రీ సత్యసాయి సేవా సమితి చేస్తున్న సేవా కార్యక్రమాలు సమాజంలో సానుకూల మార్పును తీసుకొస్తున్నాయి. పేదలకు, అవసరమైన వారికి సహాయం చేయడం అనేది గొప్ప ఆధ్యాత్మిక సాధన. ఈ సేవా కార్యక్రమాలు మనందరినీ ప్రేమ, కరుణ, మరియు సేవా దృక్పథంతో జీవించేలా ప్రేరేపిస్తాయి," అని అన్నారు.ఈ




కార్యక్రమంలో సమితి సభ్యులతో పాటు స్థానిక ప్రజలు కూడా పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. శ్రీ సత్యసాయి సేవా సమితి యొక్క ఈ కార్యక్రమం స్థానిక సమాజంలో ఆధ్యాత్మికత మరియు సేవా భావనను మరింత బలపరిచింది.ఈ కార్యక్రమం సమితి సభ్యులు, స్వచ్ఛంద సేవకులు, మరియు స్థానిక ప్రజల సమన్వయంతో విజయవంతంగా జరుపుకోవడం చాలా సంతోషాన్ని కలిగించిందని ఈ సందర్భంగా ఆమె తెలియజేశారు.

# ఎన్డీఏ ప్రభుత్వం సమర్థుడైన వ్యక్తిని సరైన స్థానానికి ఎంపిక చేయడం తెలుగుజాతికే గర్వకారణం

**విజయనగరం::జులై 17::ఎల్లో సింగం న్యూస్**



పూజ్యులు గౌరవ నీయులు ప్రియతమా సీనియర్‌నేతశ్రీ పూస పాటిఅశోక్ గజపతిరాజు గారిని గోవా గవర్నర్‌గా నియమించడం ఎంతో సంతోషకరమైన వార్తని %ఖ%.సాయివర్మ అన్నారు ఆంధ్రప్రదేశ్ శాసనసభలో 25 సంవత్స రాలకు పైగా సేవలం దించారు. 7 సార్లు ఎమ్మెల్యేగా, ఒకసారి ఎంపీగా ఎన్నికయ్యారు. 2014-2018లో నరేంద్ర మోడీ ప్రభుత్వంలో కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రిగా పనిచేశారు. ఆంధ్రప్రదేశ్ మంత్రిమండలిలో వాణిజ్య పన్నులు, ఆబకారీ, శాసనసభ వ్యవహారాలు, ఆర్థిక, ప్రణాళిక, రెవెన్యూ వంటి శాఖల్లో మంత్రిగా పనిచేశారు. - విజయనగరం రాజవంశం చివరి మహారాజా పూసపాటి విజయరామ గజపతిరాజు కుమారుడు. సింహాచలం ఆలయం, మహారాజా అలక్ నారాయణ సొసైటీ ఆఫ్ ఆర్ట్స్ అండ్ సైన్సెస్ వంటి సంస్థల చైర్మన్. మన్సస్ సంస్థ ల ద్వారా దానధర్మాలకు ప్రసిద్ధి. మహనీయులకు దక్కిన అరుదైన గౌరవం అని సాయి వర్మ అన్నారు

# ప్రజా సమస్యలు పరిష్కరిస్తాం, ప్రజాదర్బార్ లో మాజీ మంత్రి రాష్ట్ర జిసిసి చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్





**రంపచోడవరం జూలై 17 (ఎల్లో సింగం ప్రతినిధి):**

అల్లూరి జిల్లా కేంద్రంలోబి కిడారి శ్రావణ్ కుమార్ క్యాంపు కార్యాలయంలో జరిగిన ప్రజా దర్బార్ కార్యక్రమంలో ప్రజలు వెల్లువెత్తున తరలివచ్చి వారి సమస్యలను మాజీ మంత్రి రాష్ట్ర గిరిజన సహకార సంస్థ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ దృష్టికి వినతి పత్రాలతో సమర్పించారు.ఈ సందర్భంగా రాష్ట్ర గిరిజన సహకార సంస్థ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ ప్రజా సమస్యలు పరిష్కరించే వేదిక గా ప్రజా దర్బార్ ఉపయోగపడాలని "ప్రజా దర్బార్" కార్యక్రమం నిర్వహిస్తున్నామని ప్రజలు అనేక సమస్యలతో వస్తున్నారని ప్రజా సమస్యలు పరిష్కరించడానికి కూటమి ప్రభుత్వము ఉందని ఆ దిశగా ముందుకు వెళ్తామని గత ఐదేళ్లలో జరగని అభివృద్ధి సంక్షేమం కూటమి ప్రభుత్వంలో జరుగుతుందని ఈ సందర్భంగా కిడారి శ్రావణ్ కుమార్ అన్నారు. ఐతే హుకుంపేట మండలం జీ వసంత రాణి తమ యొక్క భూమిని కోర్టులో ఉన్న అక్రమంగా వేరే వారు వచ్చి పొలం పనులు చేస్తున్నారు అని ఈ సమస్యను సబ్ కలెక్టర్ తో మాట్లాడి తమ భూమి తమకే వచ్చేటట్టు న్యాయం చేయాలని కోరారు. మాజీ మంత్రి వెంటనే సబ్ కలెక్టర్ తో ఫోన్ లో మాట్లాడి తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. మడగడ పంచాయతీ ఆటో యూనియన్ వాళ్ళు వచ్చి వ్యూ పాయింట్ లో పార్కింగ్ సమస్య ఉంది అని చెప్పగా డీఎస్పీ గారితో మాట్లాడి సమస్యను పరిష్కారం చెయ్యాలని కోరారు. గుంట సీమ తడ్డా గ్రామం కు తారు రోడ్డు శాంక్షన్ అవ్వగా అక్కడ అటవీ శాఖ అనుమతులు ఇప్పించవలసిందిగా కోరారు. పాంగీ కోటిబాబు తన యొక్క ఇంటికి కరెంట్ మీటర్ ఇప్పించాలని కోరారు అలాగే రోడ్లు మంచినీటి సమస్యపై అనేకమంది వినతి పత్రాలను స్వీకరించి ఉన్నత అధికారులు దృష్టికి తీసుకొని వెళ్లి నిధులు కేటాయించి పరిష్కరించే మార్గం చూస్తానని ఈ సందర్భంగా ప్రజా దర్బార్లో రాష్ట్ర గిరిజన సహకార సంస్థ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ ప్రజలను హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్టేట్ ఎస్టీ సెల్ కార్యదర్శి సుబ్బారావు దారెలా సర్పంచ్ పాంగీ పాండు రంగ స్వామి మాజీ సర్పంచ్ వాసుదేవ్ మాజీ వైస్ ఎంపీపీ అమ్మన్న పార్లమెంట్ తెలుగు యువత ప్రధాన కార్యదర్శి ప్రసాద్ మాజీ సర్పంచ్ రామ లింగం యూనిట్ ఇంచార్జి లు మురళి లైకాన్ కిషోర్ కళావతి టిడిపి నాయకులు అచ్చిబాబు జగదీష్ బాబురావు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# త్రాగునీటిని కొన్ని రోజులు కాచి చల్లార్చుకొని త్రాగాలి

**గుంటూరు,**



గుంటూరు నగరపాలక సంస్థ కు త్రాగునీరు అందించే ప్రకాశం బ్యారేజ్‌కి గోదావరి నీరు పట్టిసీమ నుండి వస్తు న్నందున సదరు నీటిలో టర్బిటి శాతం (బురద) ఉంటున్నందున నగర ప్రజలు త్రాగునీటిని కొన్ని రోజులు కాచి చల్లార్చుకొని త్రాగాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు కోరారు, నగరంలో త్రాగునీటి సరఫరా, నీటిలో టర్బిటి శాతం (బురద)పై డిల్లీ నుండి ఇంజినీరింగ్ అధికారులతో టెలి కాన్ఫరెన్స్ లో మాట్లాడారు. రిజర్వాయర్ల వారీగా ఏఈలు, టయిల్ ఎండ్ పాయింట్స్ వరకు ఎమినిటి కార్యదర్శులు త్రాగునీటి శ్యాంపిల్స్ సేకరించాలని స్పష్టం చేశారు. అనంతరం నగరంలో త్రాగునీటిస్ సరఫరాపై సమీక్షించి, ఎక్కడా సరఫరా లేదని ప్రజలు ఇబ్బందులు పడడానికి వీలు లేదని, జిఎంసి ట్యాంకర్లతో పాటు అవసరానికి తగిన విధంగా ప్రైవేట్ ట్యాంకర్లను కూడా తీసుకోవాలన్నారు.

# స్మార్ట్ మీటర్లు వద్దు - ట్రూ అప్‌చార్జీలను రద్దు చేయాలి

## వామపక్ష ప్రజా సంఘాల రౌండ్ టేబుల్ సమావేశంలో వక్తల డిమాండ్

**తిరుపతి జూలై 16/ఎల్లో సింగం**

అదా నీ స్మార్ట్ మీటర్లను వ్యతిరేకించాలని చార్జీలను రద్దు చేయాలని యశోద నగర్ లోని వేమన విజ్ఞాన కేంద్రంలో వామపక్ష ప్రజాసంఘాల ఆధ్వర్యంలో రౌండ్టేబుల్ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి సిఐటియు జిల్లా అధ్యక్షులు జి బాలసుబ్రమణ్యం అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సిపిఎం జిల్లా కార్యదర్శి వందవాసి నాగరాజు, సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి రాయప్పనేని హరికృష్ణ, సిపిఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు చిన్నం పెంచలయ్య, సిఐటియు జిల్లా ప్రధాన కందారపు మురళి కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రసంగించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జగన్ సర్కారు పోయి బాబు ప్రభుత్వం వచ్చినా విద్యుత్ షాక్ లు మాత్రం ఆగడం లేదని అన్నారు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రపంచ బ్యాంకు ప్రయోగశాలుగా మారుతోందన్నది 190 నాటి మాట ఆనాడు సాగునీరు విద్యుత్ విద్య వైద్య సహకార తదితర రంగాల్లో ఈ ప్రయోగాలు చేపట్టారని అన్నారు. ఆసుపత్రుల సైతం ఓపి చీటికి ఐదు రూపాయలు టెస్టులకు యూజర్ చార్జీలు సాగునీటికి మీటర్లు ఇలాంటివన్నీ చాలా మందికి గుర్తుండే ఉంటాయని అన్నారు.వాటన్నిటిలో విద్యుత్ సంస్కరణలు ప్రధానమైనవి అని ప్రపంచ బ్యాంకు ఆదేశాల మేరకు విద్యుత్తు బోర్డును జనరేషన్, ట్రాన్స్ మిషన్, డిస్ట్రిబ్యూషన్ అనే మూడు ముక్కలు చేసి వాటిని తమకు నచ్చినట్టు ఆడించడానికి ఒక రెగ్యులేటరీ కమిషన్ను ఈ ఆర్ సి ఏర్పాటు చేస్తూ చట్టం తీసుకొచ్చారని అన్నారు.ఆ తరువాత విద్యుత్ చార్జీలు పెంచి ప్రజలకు వాత పెట్టారని అన్నారు. భరించలేని ప్రజలు ఉవ్వెత్తున ఉద్యమించారని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో యావత్ ఒకే సమస్యపై ఉద్యమించిన చారిత్రాత్మక సందర్భం అదిని గుర్తు చేశారు.కానీ విద్యుత్ రంగంలో ప్రభుత్వాలు మారిన ప్రపంచ బ్యాంకు విధానాలు అంటే సంస్కరణలు మాత్రం రకరకాల పేర్లతో కొనసాగుతూనే ఉన్నాయని అన్నారు. అప్పు కావాలంటే మా షరతులు అమలు చేయండి అని ప్రపంచ బ్యాంకు గతంలో చెప్పినట్టే కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం నుండి గ్రాంటు లేదా వాటా రావాలంటే వీటిని పాటించాల్సిందేనట్టు నీతి అయోగ్ ద్వారా ఉత్తర్వలిస్తున్నారని అన్నారు. ఇప్పటికే రాష్ట్రంలో విద్యుత్ కేంద్రాల మొత్తం అదానికి కట్టబెట్టారని అదాని మొదటి దశలో వ్యవసాయానికి మీటర్లు పెట్టడం రెండవ దశలో ఇప్పుడు ఇళ్లకు బిగించే కార్యక్రమం ప్రారంభించి చాలా వరకు ఇళ్లకు ఇప్పటికే మీటర్లు బిగించేయడం జరిగిందని ఎవరైనా అదాని స్మార్ట్ మీటర్ తీసుకుని ఎల్లకు బిగించడానికి వస్తే వాటిని వ్యతిరేకించాలని ఎదుర్కోవాలనిపిలుపునివ్వడం జరిగింది. ఈ అదాని స్మార్ట్ మీటర్ల వల్ల విద్యుత్




బారాలు ప్రజలు మోయలేని పరిస్థితి ఏర్పడుతుందని ప్రభుత్వాలు మళ్లీ చీకటి రోజుల తేవడం కోసం ప్రయత్నం చేస్తున్నది తప్ప రాష్ట్ర ప్రజలను విద్యుత్ సంస్కరణ నుండి తప్పించడం కోసం ప్రయత్నం చేయకుండా కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం చెప్పిన విధానాలను పాటిస్తున్నారని ఎక్కడికక్కడ ప్రజలు ఈ స్మార్ట్ మీటర్లను వ్యతిరేకించాలనిరాష్ట్రవ్యాప్తంగా వామపక్ష ప్రజాసంఘాలు పిలుపునివ్వడం జరిగిందని.ఈ కార్యక్రమం ఆగస్టు 5వ తేదీ వరకు దశలవారుగా జరుగుతుందని ఎవరైనా విద్యుత్ మీటర్ బిగించడానికి వస్తే పగలగొట్టాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలోని తెలుగుదేశం ప్రభుత్వం ప్రతిపక్షంలో ఉన్నప్పుడు లోకేష్ యువకులం పాదయాత్ర సందర్భంగా ఎక్కడ ఏ ఊరిలో మీటింగ్లు పెట్టిన స్మార్ట్ మీటర్లు వ్యతిరేకించాలని వాటిని పగలగొట్టాలని చెప్పిన లోకేష్ నేడు ఆ మీటర్లు బిగించడానికి ప్రయత్నం చేయడం సరైన విధానం కాదని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు టి సుబ్రమణ్యం,కే వేణుగోపాల్, ఎం మాధవ్, పి సాయి లక్ష్మి, పి బుజ్జి, నరేంద్ర, మల్లికార్జున్ రావు, రాధాకృష్ణ, ఎండి శ్రీనివాసులు,వెంకటరత్నం అరుణ లోకేష్ నాగరాజు, డిహెచ్పిఎస్ నాయకులు నాగభూషణం తదితరులు పాల్గొన్నారు. జి బాలసుబ్రమణ్యం సిఐటియు జిల్లా అధ్యక్షులు.

## ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని)ను కలిసిన ఆలిండియా రిటైర్డ్ స్టేషన్ మాస్టర్స్ అసోసియేషన్స్ నాయకులు

**ఎమ్.ఎ.సి.పి.ఎస్ ఇంప్లిమెంట్ చేయించాలని వినతి పత్రం అందజేత**



**విజయవాడ: ఎల్లో సింగం**

7వ వేతన సంఘం సిఫారసులు అమలులోకి వచ్చిన జూలై 1, 2016 నుంచి మోడిఫైడ్ అష్యూర్డ్ కేరియర్ ప్రోగ్రెషన్ స్కీమ్ (ఎమ్.ఎ.సి.పి.ఎస్) ను ఇంప్లీమెంట్ చేయించాలని ఆలిండియా రిటైర్డ్ స్టేషన్ మాస్టర్స్ అసోసియేషన్స్ నాయకులు ఎంపీ కేశినేని శివనాథ్ కు వినతి పత్రం అందజేశారు. ఆలిండియా స్టేషన్ మాస్టర్స్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ (సౌత్ సెంట్రల్) బైద్యనాథ్ షా ఆధ్వర్యంలో ఆలిండియా రిటైర్డ్ స్టేషన్ మాస్టర్స్ అసోసియేషన్స్ నాయకులు గురునానక్ కాలనీలో విజయవాడ పార్లమెంట్ కార్యాలయం ఎన్టీఆర్ భవన్ లో గురువారం ఎంపీ కేశినేని శివనాథ్ ను కలిశారు.మోడిఫైడ్ అష్యూర్డ్ కేరియర్ ప్రోగ్రెషన్ స్కీమ్ ను ఆలిండియా స్టేషన్ మాస్టర్స్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ (సౌత్ సెంట్రల్) బైద్యనాథ్ షా ఆధ్వర్యంలో ఆలిండియా రిటైర్డ్ స్టేషన్ మాస్టర్స్ అసోసియేషన్స్ నాయకులు గురునానక్ కాలనీలో విజయవాడ పార్లమెంట్ కార్యాలయం ఎన్టీఆర్ భవన్ లో గురువారం ఎంపీ కేశినేని శివనాథ్ ను కలిశారు.మోడిఫైడ్ అష్యూర్డ్ కేరియర్ ప్రోగ్రెషన్ స్కీమ్ ను 2016 నుంచి కాకుండా 16-02-2018 నుంచి ఇంప్లీమెంట్ చేస్తున్నారు. ఇందువల్ల స్టేషన్ మాస్టర్స్ కు చాలా నష్టం జరుగుతుందని, 2016 నుంచి ఇంప్లీమెంట్ చేస్తే స్టేషన్ మాస్టర్స్ తో పాటు రిటైర్డ్ స్టేషన్ మాస్టర్స్ కు చాలా ప్రయోజనంగా వుంటుందని తెలియజేశారు. వారి సమస్యపై ఎంపీ కేశినేని శివనాథ్ ఇంప్లీమెంట్ చేస్తే స్టేషన్ మాస్టర్స్ తో పాటు రిటైర్డ్ స్టేషన్ మాస్టర్స్ కు చాలా ప్రయోజనంగా వుంటుందని తెలియజేశారు. వారి సమస్యపై ఎంపీ కేశినేని శివనాథ్ సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో ఆలిండియా రిటైర్డ్ స్టేషన్ మాస్టర్స్ అసోసియేషన్స్ నాయకులు టి.వి.కె.ఎమ్. చలపతి రావు, ఎమ్.సాంబిరెడ్డి, కె.వి.ఎస్.ఎస్. శాస్త్రి, ఎమ్.శేషసాయిలతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబుపై అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ ఆగ్రహం

- నాగాయలంకలో మార్కెట్ కమిటీ పాలకవర్గ ప్రమాణ స్వీకార సభ
- కోడూరు రోడ్డుపై సింహాద్రి రమేష్ విమర్శలపై ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ స్పందన
- సింహాద్రి రమేష్ బాబుది నోరా పాచిపెంటా అని ఆగ్రహం
- కోడూరు రోడ్డు నిర్మాణంలో జాప్యంపై అధికారులతో సమీక్షించి నిర్మాణం పూర్తి చేశాం : బుద్ధప్రసాద్



**నాగాయలంక జులై 17::ఎల్లో సింగం న్యూస్**

మాజీ ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబుపై అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం నాగాయలంకలో మార్కెట్ కమిటీ పాలకవర్గ ప్రమాణ స్వీకార సభలో ఆయన మాట్లాడుతూ ఇటీవల అవనిగడ్డ - కోడూరు రోడ్డు విషయంలో సింహాద్రి రమేష్ చేసిన విమర్శలపై ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ స్పందించారు. సింహాద్రి రమేష్ బాబుది నోరా పాచిపెంటా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. కోడూరు - అవనిగడ్డ రోడ్డు నిర్మాణంలో జరుగుతున్న జాప్యంపై అధికారులతో సమీక్షించి రోడ్డు నిర్మాణం పూర్తి చేయించామని స్పష్టం చేశారు.

## కూటమి ప్రభుత్వం- రైతుల ప్రభుత్వం!

- త్వరలో అన్నదాత సుఖీభవ రైతులు ఖాతాల్లో డబ్బులు జమ
- గడప,గడపకు వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరిస్తున్నవీరంకి శ్రీవీరాస్వామిన్

**కంచల ఎల్లో సింగం**

రాష్ట్ర తెలుగుదేశం పార్టీ పిలుపుమేరకు 17.వ రోజు సుపరిపాలన లో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా నందిగామ నియోజకవర్గ0 నందిగామ మండలం కంచల గ్రామం లోస్థానిక శాసనసభ్యులు సోదరి గౌరవ తంగిరాల సౌమ్య వారి కి ఆదేశాలు మేరకు సుపరిపాలనలో తొలి అడుగు" కార్యక్రమంలో భాగంగా ఇంటింటినీ సందర్శించి ప్రజా సమస్యలను తెలుసుకుని వారి అభిప్రాయాలను సేకరించి సంవత్సర కాలంలో ప్రభుత్వ పథకాలు, అభివృద్ధి పనుల గురించి స్థానిక ప్రజలకు వివరించిన నందిగామ మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు వీరంకి శ్రీవీరాస్వామిన్.ఈ యొక్క కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు రామిరెడ్డి శ్రీనివాసరావు,సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకులు రామిరెడ్డి సుబ్బారావు,మాదల సురేష్ బాబు, మందడపు వెంకటరావు, పేర్నానాగకృష్ణ, మల్లెల నరసింహారావు, చనమల వెంకటరావు, రామిరెడ్డి వీర నాగేశ్వరరావు, జరబనశివరామకృష్ణ ,కస్తాల కిరన్, కొత్తపల్లి సురేష్ బాబు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# నందిగామలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో ఏపీ ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య

**స్థానిక సమాజంలో ప్రభుత్వ పథకాల గురించి అవగాహన కల్పించడంతో పాటు, ప్రజలతో ప్రత్యక్ష సంబంధాన్ని బలోపేతం చేసే కార్యక్రమమే సుపరిపాలనలో తొలి అడుగు**

**నందిగామ,జులై 17, ఎల్లో సింగం**

నందిగామ పట్టణంలోని 9వ వార్డు ముక్కపాటి కాలనీలో "సుపరిపాలనలో తొలి అడుగు" కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య పాల్గొని, స్థానిక ప్రజలతో సమావేశమై, ప్రభుత్వ సంక్షేమ పథకాలు మరియు అభివృద్ధి కార్యక్రమాల గురించి చర్చించారు. "సుపరిపాలనలో తొలి అడుగు" కార్యక్రమం రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి పథకాలను ప్రజలకు సమీపంలోకి తీసుకెళ్లడం, పారదర్శకమైన పరిపాలనను అందించడం లక్ష్యంగా నిర్వహించబడింది. ఈ సందర్భంగా, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య స్థానిక ప్రజల సమస్యలను ఆలకించి, వారి అవసరాలను తీర్చేందుకు ప్రభుత్వం చేపడుతున్న చర్యలను వివరించారు.తంగిరాల సౌమ్య మాట్లాడుతూ, "ముఖ్యమంత్రి ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం అనేక పథకాలను అమలు చేస్తోంది. నందిగామ నియోజకవర్గంలో రోడ్ల విస్తరణ, ఆరోగ్య సౌకర్యాల మెరుగుదల, ఇతర మౌలిక వసతుల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తున్నాము. సుపరిపాలన ద్వారా ప్రతి ఒక్కరికీ న్యాయం జరిగేలా చూస్తాము," అని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో నందిగామ మున్సిపల్ చైర్పర్సన్ శ్రీమతి మండవ కృష్ణకుమారి స్థానిక కూటమి నాయకులు, అధికారులు పాల్గొన్నారు. ముక్కపాటి కాలనీ నివాసులు ఈ కార్యక్రమం ద్వారా తమ సమస్యలను నేరుగా ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లే అవకాశం పొందారు. ఈ కార్యక్రమం స్థానిక సమాజంలో ప్రభుత్వ పథకాల గురించి అవగాహన కల్పించడంతో పాటు, ప్రజలతో ప్రత్యక్ష సంబంధాన్ని బలోపేతం చేసిందని ఈ సందర్భంగా తంగిరాల సౌమ్య తెలియజేశారు.



## సీతమ్మసాగర్ కులం కోసం చేయకూడదు. డి.టి. వెంకటేష్ ను కుడిపి చేయాలి

తిరుపతి మున్సిపల్ కులస్థల సమావేశంలో శ్రీ పంగులూరి సీతమ్మసాగర్ గారి అధ్యక్ష వర్ధత్వం లోను ఆశ్రమలో రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు, ఉపముఖ్యమంత్రి శ్రీ పవన్ కళ్యాణ్ గారు, రాష్ట్ర విద్యాశాఖామంత్రి నారా లోకేష్ గారు కోసం చేయలేదని విజ్ఞప్తి చేస్తున్నాము. కర్నూలుకు చెందిన మాజీ ఎం.ఎల్.సి., డి.టి. వెంకటేష్, ఆయన అనుచరులు సీతమ్మసాగర్భూమి 42 ఎకరాలు తన సొంత ఆస్తులని దివానాలు సృష్టిస్తున్నారు. బ్రతికున్నది చనిపోయిన,రెకార్డులు, రెకార్డులు లేవు అనుకుంట మైనముగా మారుస్తుంది. మంగళ్ళకు సంబంధించి దీపకంబం మారు నాకు 'ఆశీర్వాదం' ఇస్తారని డి.టి. చెబుతున్నాడు. తిరుపతి కనకదాచారి ఆశ్రయం ధర్మకర్తను మలసమావేశాలలో అమానుషంగా అక్రమ కేసులు పెడుతున్నారు. డి.టి. బెదగంగా భావిస్తున్నాము.సీతమ్మసాగర్ భూములలో డి.టి. వెంకటేష్ గారికి ఎలాంటి సంబంధం లేదు. రెండు రోజులు క్రితంపరిశీలన పర్చిన డి.టి. వెంకటేష్ సీతమ్మ భూములలోని మరుగున లోపల స్థలమునుంచిస్థానిక కార్యాలయాలు రోజును రుజువూన్ని ప్రాథమిక అక్రమంగా కాలంగాదు. ఇదిజరిగింది. శ్రీ పంగులూరి సీతమ్మసాగర్ గారి అధ్యక్షత వహించిన డి.టి. వెంకటేష్ చర్యగా

ఆశిస్తున్నాము.ఇదేసందర్భంగా కూడా డి.టి. వెంకటేష్ సీతమ్మసాగర్ విషయంలో కమిటీ సభ్యున్ని బెదిరించడం,దుర్భాషలాడటం, బహిరంగ సమావేశంలో తిరుపతి వైష్ణవులు దంగలుగా చిత్రీకరించి ప్రయాణాలు వేయడం దురదృష్టకరం, మహిళల నుప తిరుపతి అర్పిత్యులపై అగ్రేగతిగా కేసులు అక్రమపెట్టించడం జరిగింది.పండలు శ్రీమతి శ్రీమతి పంగులూరు సీతమ్మ ప్రపన్న తప్పు అధ్యక్షతకు సంక్షేమ, శ్రీ కన్నపదమేశ్వరి ఆలయ నిర్మాణం, తిరుమల శ్రీవారి దర్శనం వచ్చు యాత్రికుల కోసం ఉచిత వసతి

ఏర్పాటు చేయడానికి భూమిని 42 కట్టలు ఇచ్చి తర్వాత ఇచ్చి వేయాలన్న తిట్టాయను నిరుపద వైష్ణవిద్యాధుల విశాలస్థాల కోసం 42 ఎకరాల విస్తీర్ణం గల భూమిని మతసంస్థలు మతరాజానికితిరుపతి శ్రీ కన్యాకా పరమేశ్వరి



ఆలయం ఆలయ పాలకమండలి ధర్మస్థానం నిరుపద్యంపిలువాదాడా తెలియజేశారు. రిజిస్టర్ డాక్యుమెంటు నం. 10/1926, తేది. 04.04.1926అనాయము అనుగుణంగా విలువూనా ప్రకారం ప్రభుత్వ కార్యవర్తనం పొందడానికి అమలు చేయడానికిపూన్ల విషయంలో వున్నాము.

తిరుపతి సీతమ్మసాగర్ గ్రామాల పరిరక్షణ కోసం శ్రీ కన్యాకా పరమేశ్వరి ఆలయం తప్పునధర్మస్థానం తరఫున మేము పోలీస్ స్టేషనుకు విలువూనా అమలుకు వేటుగా తిరుపతి ప్రజాసంఘాలు, రాజకీయ పార్టీలు, తెలుగు రాష్ట్రాల ఆపత్కులను సహకరించాలని విజ్ఞప్తి చేస్తున్నాము.శ్రీ కన్యాకా పరమేశ్వరి అన్వారి ఆలయం అధీనత తరఫున రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా

చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి శ్రీ పవన్ కళ్యాణ్, విద్యాశాఖామంత్రి నారా లోకేష్ కోసంవేడుకొని సీతమ్మసాగర్ అక్రమాలను అడుపు చేయాలి. డి.టి. వెంకటేష్, ఆయన అనుచరులుచేయకూడదని విజ్ఞప్తి చేస్తున్నాము.పోమిడి సత్యనారాయణ రెడ్డిఅధ్యక్షులుశ్రీ కన్యాకా పరమేశ్వరి దేవస్థానంమరియుజిశ్రీ పంగులూరి సీతమ్మ గారి ఆర్యవైశ్యధర్మసత్రం, కార్వేటి, తిరుపతి.

## ఈనెల 15 నుండి 25వ తేది వరకు జిల్లా వ్యాప్తంగా గ్రామ / వార్డు సభలు



**గుంటూరు, జులై 17, ఎల్లో సింగం**

బంగారు కుటుంబాల నీడ్ బేస్డ్ ప్రాథమిక సర్వే కార్యక్రమం ఈ నెల 15 నుండి 25 వ తేది వరకు జిల్లా వ్యాప్తంగా గ్రామ / వార్డు సభలు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఎస్. నాగలక్ష్మీ అధికారులను ఆదేశించారు. బుధవారం కలక్టరేట్ లోని మినీ ఎస్.ఆర్.శంకరన్ హాల్ లో పబ్లిక్ , ప్రైవేట్ , పీపుల్ భాగస్వామ్యంతో చేపడుతున్న పి4 కార్యక్రమం అమలుపై రెవెన్యూ డివిజన్ అధికారులు , నియోజకవర్గం ప్రత్యేక అధికారులు , యంపీడీఓ లు, తహశీల్దార్లు , మున్సిపల్ అధికారులతో జిల్లా కలెక్టర్ ఎస్. నాగలక్ష్మీ వీడియో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఆగస్టు 7 నుంచి 10వ తేదీ వరకు బంగారు కుటుంబాల అదనపు చేర్పులకు అవకాశం కల్పిస్తామన్నారు. సమాజంలో అత్యంత వెనుకబడిన బంగారు కుటుంబాలను పేదరికం నుంచి బయటకు తీసుకురావాలన్నారు. బంగారు కుటుంబాల ఆర్థిక అభివృద్ధికి మార్గదర్శిలు బాటలు వేసేలా అవగాహన కల్పించాలన్నారు. బంగారు కుటుంబాలకు అందుబాటులో ఉన్న వనరులు, సద్వినియోగం చేసుకునే అంశాలపై పూర్తిస్థాయిలో చైతన్యం తీసుకురావాలన్నారు. సమాజంలో అత్యధిక ధనికులుగా ఉన్నవారు అందించే ఆర్థిక సహాయం పరిమితి అధికంగా ఉండేలా అవగాహన కల్పించాలన్నారు. బంగారు కుటుంబాల దత్తత ప్రక్రియ పూర్తి చేయాలన్నారు.బంగారు కుటుంబాల ఆర్థిక అభివృద్ధికి మార్గదర్శిలు బాటలు వేసేలా అవగాహన కల్పించాలన్నారు. బంగారు కుటుంబాలకు అందుబాటులో ఉన్న వనరులు, సద్వినియోగం చేసుకునే అంశాలపై పూర్తిస్థాయిలో చైతన్యం తీసుకురావాలన్నారు. సమాజంలో అత్యధిక ధనికులుగా ఉన్నవారు అందించే ఆర్థిక సహాయం పరిమితి అధికంగా ఉండేలా అవగాహన కల్పించాలన్నారు. బంగారు కుటుంబాల దత్తత ప్రక్రియ పూర్తి చేయాలన్నారు.

పి4 విధానం రాష్ట్ర కమిటీ సభ్యులు సంతోష్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరిస్తూ బంగారు కుటుంబాల అవసరాలను గుర్తించడం, వనరులను సమకూర్చే ప్రక్రియ వేగంగా చేయాలన్నారు. నీడ్ బేస్డ్ ప్రాథమిక సర్వే పక్కాగా నిర్వహించాలన్నారు. మార్గదర్శిలు దత్తత తీసుకున్న అంశాలపై ఎప్పటికప్పుడు బంగారు కుటుంబాలకు సమాచారం అందిస్తామన్నారు. మార్గదర్శిల నుంచి సహాయం అందిన వెంటనే సంబంధిత సమాచారాన్ని ఆన్ లైన్ లో నిక్షిప్తం చేయాలన్నారు. కె.పి.ఐ.సి అంశాలను పరిగణనలోకి తీసుకోవాలన్నారు. ఏపీ టి ఎఫ్ ఆర్ 1.54 శాతం ఉండగా, పెరుగుదల సాధారణ స్థాయికి చేరేలా అవగాహన కల్పించాలన్నారు. ఈ సమావేశంలో జీయంపీ కమిషనర్ ( ఇన్ ఛార్జీ ) ఓబులేశు , జెడ్పీ సిఇఓ జ్యోతిబసు , సిపిఓ శేషశ్రీ , డిపిఓ నాగ సాయి కుమార్, నియోజకవర్గం ప్రత్యేక అధికారులు, ఎంపీడీవోలు, తహసిల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

## యధావిధిగా త్రాగునీటి సరఫరా జరుగుతుంది

**గుంటూరు, జులై 17, ఎల్లో సింగం**



గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలో గురువారం నుండి నగరంలో యధావిధిగా త్రాగునీటి సరఫరా జరుగుతుందని నగర (ఇంచార్జీ) కమిషనర్ చల్లా ఓబులేసు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా కమిషనర్ (ఇంచార్జి) మాట్లాడుతూ గుంటూరు నగరానికి త్రాగునీటి సరఫరా జరిగే మేజర్ పంపింగ్ కేంద్రమైన ఉండవల్లి నుండి వచ్చే మార్గంలో నులకపేట దగ్గర పడిన గండి వలన, అలాగే పంపింగ్ కేంద్రాల్లోని అప్కాస్ కార్మికుల సమ్మె వలన నగరంలో గత 2 రోజులుగా త్రాగునీటి సరఫరాలో సమస్యలు ఏర్పడినాయన్నారు. నగరపాలక సంస్థ కాల్ సెంటర్, స్థానిక రిజర్వాయర్ల పరిధిలో ప్రజల అవసరాల మేరకు ట్యాంకర్ల ద్వారా త్రాగునీటి సరఫరా చేశామని తెలిపారు. నులకపేట దగ్గర పడిన గండిని పూర్తీ స్థాయిలో పూడ్చి వేయడం జరిగిందని, అలాగే సమ్మెలో ఉన్న వారిలో 27 మంది బుధవారం నుండి విధుల్లో చేరారన్నారు. బుధవారం మధ్యాహ్నం నుండి యధావిధిగా అనగా ఉండవల్లి, సంగం జాగర్లమూడి నుండి నీటిని పంపింగ్ చేస్తున్నామన్నారు. బుధవారం సాయంత్రం పాక్షికంగా, గురువారం ఉదయం నుండి యధావిదిగా నగరంలో సరఫరా జరుగుతుందన్నారు. అప్కాస్ కార్మికుల సమస్యల పరిష్కారంకు రాష్ట్ర ప్రభుత్వం సానుకూలంగా ఉన్నందున ప్రజలకు అత్యవసరమైన త్రాగునీటి సరఫరాని ఇబ్బందికి గురి చేయకుండా సమ్మె విరమించి కార్మికులు విధుల్లో చేరాలని కోరారు.

# యువత భవిష్యత్తుతో జగన్ చెలగాటం

**-రాష్ట్రంలో యువతను రెచ్చగొడుతున్న జగన్ అండ్ కో బ్యాచ్**

**-రాజకీయ మనుగడ కోసం హత్యారాజకీయాలకు ప్రోత్సాహం**

**-కూటమి రాకతో ఏపీలో అభివృద్ధి**

**-అభివృద్ధిని చూసి ఓర్వలేకే కుట్రలు, కుతంత్రాలు**

**-అధికార యావతో సైకోలుగా వైసీపీ నేతలు**

**-మీడియాతో శాప్ చైర్మన్ రవినాయుడు**

విజయవాడ, జూలై 17/(ఎల్లో సింగం)

రాష్ట్రంలోని యువతను మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రత్యక్షంగా రెచ్చగొడుతూ హత్యారాజకీయాల వైపు ప్రోత్సహిస్తున్నారంటూ ఆంధ్రప్రదేశ్ క్రీడాప్రాధికార సంస్థ(శాప్) చైర్మన్ అనిమిని రవినాయుడు మండిపడ్డారు. సీఎంగా పనిచేసిన వ్యక్తి రాష్ట్రంలోని యువత భవిష్యత్తును కోరుకోవాలే తప్పా వారి భవిష్యత్తును హత్యారాజకీయాలవైపు మళ్లించడం సిగ్గుచేటన్నారు. గత ఇరవై రోజులుగా జగన్ అండ్ కో బ్యాచ్ చేస్తున్న వ్యాఖ్యలను, విషప్రచారాలను గురువారం ఆయన తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా విజయవాడలోని ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలోని శాప్ కార్యాలయ కాన్ఫరెన్స్ హాలులో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. సైకో జగన్‌రెడ్డి తన రాజకీయ మనుగడ కోసం యువతకు గంజాయి, డ్రగ్స్ వంటివి అలవాటు చేయించి అభద్రతా భావానికి గురిచేస్తున్నారని దుయ్యబట్టారు. పక్కా వ్యూహంతో యువతను పక్కదారి పట్టిస్తున్నారని విమర్శించారు. సజ్జల రామకృష్ణారెడ్డి సారథ్యంలోనే ఈ వ్యవహారమంతా నడుస్తుందన్నారు. జగన్‌రెడ్డి రెడ్డి ఎక్కడ పర్యటన చేసినా హడావుడి, బెదిరింపులే తప్పా అభివృద్ధి, సంక్షేమం గురించి మాట్లాడిన సందర్భాలు లేవన్నారు. పల్నాడు, చిత్తూరు పర్యటనలే ఇందుకు నిదర్శనమన్నారు. యువతను అసాంఘిక శక్తులుగా మార్చేందుకు కుట్రలు చేస్తున్నారన్నారు. కొందరు వైసీపీ నేతలు పోలీసులను లేపేయమని, మేము అధికారంలోకి వస్తే తలలు తీసేస్తామని మరికొందరు, తరిమికొడతామని ఇంకొందరు, రప్పా రప్పా అంటూ కొందరు ఇష్టానుసారంగా ప్రేలాపణలు పేలుతూ విద్వేషాలను సృష్టిస్తున్నారని ధ్వజమెత్తారు. మీరే అలా అంటే అధికారంలో ఉన్న మేము ఏం చేయాలంటూ ప్రశ్నించారు. జగన్ నువ్వు అధికారంలో ఉన్నప్పుడే నిన్ను ఎదిరించి నిలబడ్డామని, ప్రజాదరణతో మరోసారి అధికారాన్ని చేపట్టామన్నారు. మీ ఐదేళ్ల పాలనను భరించలేకే రాష్ట్ర ప్రజలందరూ మిమ్మల్ని ఛీకొట్టారన్నారు. మళ్లీ మేమే అధికారంలోకి వస్తామని ప్రచారం చేసుకుంటూ పగటికలలు కంటున్నావా అని విమర్శించారు. ప్రజలకు మేలు చేయాలే తప్పా తలలు తీసేస్తాం, రప్పా రప్పా అంటే అధికారంలోకి ఎలా వస్తారని ప్రశ్నల వర్షం కురిపించారు. ప్రతిపక్షం అంటే ప్రజల పక్షాన నిలబడాలని, సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని అన్నారు. దీనిపై తల్లిదండ్రులు కూడా దృష్టి పెట్టాలని, మీ పిల్లల భవిష్యత్తుపై ఆలోచనలు చేయాలని సూచించారు. ఇటువంటి పార్టీల్లోనూ, రాజకీయ నాయకులతోనూ మీ బిడ్డలు తిరిగితే వారి భవిష్యత్తు ఏంటని అడిగారు.

**కూటమి రాకతో పరిశ్రమలు, పెట్టుబడులు..**

రాష్ట్రంలో ఒకవైపు సీఎం చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్, మంత్రి నారా లోకేష్‌లు రాష్ట్రానికి పెద్ద ఎత్తున పరిశ్రమలు, పెట్టుబడులు తీసుకొచ్చేందుకు అహర్నిశలు కృషి చేస్తున్నారన్నారు. కానీ జగన్‌రెడ్డి ముఖ్యమంత్రి కావడం కోసం యువతను గంజాయి, డ్రగ్స్‌కు బానిసలను చేసి అరాచకాలు, దౌర్జన్యాలు చేయమని ప్రోత్సహిస్తున్నారన్నారు. కూటమి ప్రభుత్వంలో ఏపీ అభివృద్ధి దిశగా పయనిస్తుందన్నారు. రాష్ట్రాభివృద్ధిని చూసి ఓర్వలేకే జగన్ అండ్ కో బ్యాచ్ నీచమైన కుట్రలకు పాల్పడుతున్నారన్నారు. ఏపీలో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లేకుండా చేయాలని, కూటమి ప్రభుత్వంలో శాంతిభద్రతలు సక్రమంగా లేవని చెప్పేందుకు జగన్ విశ్వప్రయత్నాలు చేస్తున్నాడంటూ వివరించారు. రాష్ట్ర ప్రజలారా మీ బిడ్డల్ని జగన్ బలిపశువులను చేస్తున్నాడని, మీ పిల్లలు ఇలాంటి రాజకీయ నాయకులు వత్తాసు పలుకుతుంటే, మీరూ అలానే చూస్తూ ఉంటే రాష్ట్రం వల్లకాడుగా మారే ప్రమాదం ఉందని వెల్లడించారు.



**అక్రమ అరెస్టులకు పాల్పడింది నువ్వేగా జగన్..**

నాలుగు సార్లు ముఖ్యమంత్రిగా పనిచేసిన చంద్రబాబు నాయుడుని అరెస్ట్ చేయించింది నువ్వు కాదా జగన్‌రెడ్డి, అచ్చెన్నాయుడు, కొల్లు రవీంద్రలను అక్రమంగా అరెస్టు చేయించి ఎంత ఇబ్బంది పెట్టావో గుర్తు లేదా అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. రామోజీరావు, రాధాకృష్ణ, బీఆర్ నాయుడు, వంశీలను నువ్వు ఇబ్బంది పెట్టలేదా అంటూ ప్రశ్నల వర్షం కురిపించారు. మీ ఆగడాలను ప్రజలకు తెలియజేస్తున్నారనే కదా మీడియాపై అక్కసు వెళ్లగక్కావ న్నారు. కియా యాజ మాన్యంపై దాడి చేయించింది, కాలేజ్, స్కూల్ యాజమాన్యాలను బెదిరించింది, అమరరాజా కంపెనీలను మూయించింది నువ్వు కాదా అంటూ నిలదీశారు. జగన్ నీకైమైనా మతిమరుపు జబ్బు ఉందా ఇవన్నీ మరిచిపోయావా అంటూ ధ్వజమెత్తారు. డాక్టర్ సుధాకర్ ఎవరి వల్ల చనిపోయారో ప్రజలకు తెలియదనుకుంటున్నావా అని అన్నారు. స్పోర్ట్స్ అథారిటీ రూ.68కోట్లతో విజయవాడ వన్‌టౌన్‌లో సీఎం చంద్రబాబునాయుడు వేసిన శంకుస్థాపన రాయిని తీయించి ఆ స్థలాన్ని వెనక్కి తీసుకుంది నువ్వుకాదా అంటూ ప్రశ్నించారు. రాష్ట్రంలోని అన్ని శాఖలను కుదేలు చేసి అభివృద్ధిని అణచివేశారని మండిపడ్డారు. యువనేత నారా లోకేష్ యువగళం పాదయాత్రను జీవో నెంబర్ 1ను తీసుకొచ్చి అడ్డుకున్న నీది నిజాయితీ పాలన, సమర్థమైన పాలన అని చెప్పుకోవడానికి సిగ్గు ఉందా అని నిలదీశారు. అధికారం లేక సైకోలుగా మారిన వైసీపీ నేతలను మంచి వైద్యం ఇప్పించాలని ఆరోగ్యశాఖామంత్రి సత్యకుమార్ గారికి విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. పేర్ని నాని నోరు హద్దులో పెట్టుకోవాలని, లేకుండా మీ ఇంటికొచ్చి కొట్టడం మాకేమీ పెద్ద కష్టం కాదన్నారు.

**జగన్ నీ వల్ల తెలుగుతల్లి తల్లడిల్లుతోంది..**

సంక్షేమానికి, సంక్షోభానికి అర్థం తెలియని జగన్, సమర్థతకు అసమర్థతకు తేడా తెలియని జగన్ ప్రెస్‌మీట్‌లో పరిపాలన కోసం మాట్లాడుతుంటే తెలుగుతల్లి కూడా తల్లడిల్లిపోతుందన్నారు. యువనేతలు అని చెప్పుకుంటున్నదేవినేని అవినాష్, భైరెడ్డి సిద్ధార్ధ రెడ్డి, పేర్ని కిట్టు అనవసరంగా నోరు పారేసుకుంటున్నారన్నారు. మేమంటే ఏంటో చూపిస్తామని సవాల్ విసిరే ముందు రాష్ట్రప్రజలందరూ మిమ్మల్ని తరిమికొట్టిన సంగతి గుర్తు చేసుకోమన్నారు. జగన్ నువ్వేన్నీ కవ్వింపు చర్యలకు పాల్పడినా ఒరిగేదేమీ ఉండదని, రాష్ట్రాన్ని భ్రష్టు పట్టించాలనే నీ దురాలోచనలు ముందుకెళ్లవన్నారు. నువ్వు అధికారంలో ఉన్నప్పుడే నువ్వెన్ని దాడులు చేసినా తట్టుకున్నామని వివరించారు. ఏదేమైనా మా కూటమి ప్రభుత్వం అజెండా ఒకటేనని, రాష్ట్రాన్ని అభివృద్ధి దిశగా తీసుకెళ్లడం, ఏపీలో ఉద్యోగ ఉపాధి అవకాశాలను పెంచడం, పెట్టుబడులు, పరిశ్రమలను తీసుకురావడం, సూపర్ సిక్స్ పథకాలను సమర్థవంతంగా అమలు చేయడమే లక్ష్యమని వివరించారు. ఆడుదాం ఆంధ్రాపై విచారణ జరుగుతుందన్నారు.

# బోయకొండ ఆలయానికి బోయకొండ అని పేరు ఎలా వచ్చిందో

**- బోయకొండ చైర్మన్ బీసీ సామాజిక వర్గానికే ఇవ్వాలి!**

**-బోయకొండ -బీసీలకొండ**

**-ఓ బిసి విద్యార్థి సంక్షేమ సంఘం చిత్తూరు జిల్లా అధ్యక్షులు వెంకట్ యాదవ్ డిమాండ్**

పుంగనూరు: జూలై 17/(ఎల్లో సింగం)

స్థానిక అంబేద్కర్ భవనంలో బీసీ సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసినటువంటి పత్రికా సమావేశంలో ఓబీసీ విద్యార్థి సంక్షేమ సంఘం చిత్తూరు జిల్లా అధ్యక్షులు వెంకట్ యాదవ్ మాట్లాడుతూ ఈ రాష్ట్రంలో ఏ ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన బీసీలకు సముచిత న్యాయం కల్పించడం లేదని గతంలో అధికారంలో ఉన్నటువంటి వైఎస్ఆర్సిపి పార్టీ కావచ్చు ఇప్పుడు అధికారంలో ఉన్నటువంటి కూటమి ప్రభుత్వ బీసీలపై అవలంబిస్తున్న తీరు మాత్రం ఒకే విధంగా ఉందని ఈ రాష్ట్రంలోని బీసీ సమాజం,బీసీ యువత,బిసి ప్రజలు గమనించాలి. ఏదైతే ఎన్నికల హామీలో భాగంగా ఇప్పుడు అధికారంలో ఉన్నటువంటి ప్రభుత్వం బీసీలకు ఇచ్చినటువంటి ప్రధాన హామీలో భాగంగా నామినేటెడ్ పదవులు ల లో బీసీలకు సమచిక న్యాయం కల్పిస్తామని 50%నుండి 60% కేటా ఇస్తామని ప్రధాన హామీగా బీసీలకు అధికారంలో లేనప్పుడు ఇవ్వడం జరిగింది. కానీ ఇప్పుడు ఈ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అవలంబిస్తున్న తీరును చూస్తూ ఉంటే పూర్తిగా ఆశ్చర్యం,,ఈ కూటమి ప్రభుత్వం ఇచ్చినటువంటి హామీలో భాగంగా చిత్తూరు జిల్లా పుంగనూరు నియోజకవర్గ లో ఉన్నటువంటి ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ బోయకొండ గంగమ్మ దేవస్థానం చైర్మన్ పదవి బీసీ సామాజిక వర్గానికి కేటాయించాలని ఈ బీసీ ఐక్య సంఘాల తరపున డిమాండ్ చేస్తున్నాం.తెలుగు రాష్ట్రాల నుండి కాక, పక్కనే ఉన్నటువంటి తమిళనాడు కర్ణాటక రాష్ట్రం నుండి ప్రతినిత్యం దాదాపు లక్షలాదిమంది భక్తులు శ్రీ బోయకొండ గంగమ్మ తల్లిని దర్శించుకోవడానికి వస్తుంటారు. ఇలాంటి ప్రఖ్యాతగాంచినటువంటి శ్రీ శ్రీ బోయకొండ గంగమ్మ దేవస్థానం వెలసినప్పటినుండి, పూర్వం నుండి ఇప్పటి వరకు కూడా అక్కడ శ్రీ బోయకొండ గంగమ్మ తల్లికి బీసీ సామాజిక వర్గానికి చెందినవారు అమ్మవారికి ప్రతినిత్యం సేవలు చేస్తున్నారు, శ్రీ బోయ కొండ గంగమ్మ దేవస్థానం ట్రస్ట్ బోర్డు ఏర్పాటైనప్పటినుండి ఇంతవరకు ఏ ఒక్క బీసీ సామాజిక వర్గానికి చెందిన వ్యక్తి కి కూడా చైర్మన్ కేటాయించకపోవడం చూస్తా ఉంటే ఈ పుంగనూరు నియోజకవర్గంలో బీసీ సమాజం, బీసీ ప్రజలు ఎంత అణచివేతకు గురవుతున్నారని ఈ రాష్ట్రంలో ఉన్నటువంటి బీసీ సమాజం గమనించాలి. గతంలో అధికారంలో ఉన్నటువంటి కాంగ్రెస్ ప్రభుత్వం కా వచ్చు వైఎస్ఆర్సిపి ప్రభుత్వం కావచ్చు గతంలో అధికారంలో ఉన్నప్పుడు ఇప్పుడు ఉన్న తెలుగుదేశం పార్టీలో కూడా ఈ బోయకొండ ఆలయ చైర్మన్ పదవి పెత్తందారులకు, ఒకే సామాజిక వర్గానికి,ఒకే కులానికి,ఒకే కుటుంబానికి చెందిన వ్యక్తులకు



అనేకసార్లు చైర్మన్ పదవి కేటాయించడం బీసీ సంఘాల తరపున పూర్తిగా వ్యతిరేకిస్తున్నాం, ఏ పార్టీ అధికారంలోకి రావాలన్న బీసీ ఓట్లు కీలకం, కాబట్టి ఇప్పటికైనా ఈ ప్రభుత్వం కళ్లు తెరిచి, మానవతా దృక్పథంతో బోయకొండ ఆలయ కమిటీ చైర్మన్ పదవి బీసీలకు కేటాయించాలని డిమాండ్ చేస్తున్నా%శీ%, మనం చూసినట్లయితే బోయకొండ చైర్మన్ బీసీలకు కేటాయించాలని బిసి ఉద్యమ నాయకులు బోయకొండ రెవిన్యూ పంచాయతీకి చెందినటువంటి గంపల గంగరాజు గారు దాదాపు 15 సంవత్సరాల నుండి పోరాటం చేస్తున్నారు, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే దాదాపు 500 మంది బిసి ఉద్యమకారుల తో,బీసీ సంఘాలతో నాయకులు తో కలిసి పుంగనూరు నుండి శ్రీ బోయకొండ గంగమ్మ దేవస్థానం వరకు ఆయన పాదయాత్ర కూడా చేయడం జరిగింది. ఇలాంటి బీసీ ఉద్యమాలను బీసీ ఉద్యమకారులను కూడా ఈ ప్రభుత్వం గమనించి త్వరలో విడుదల కానున్న ఆలయ బోయకొండ అన్న మాటకి అర్థం లేని విధంగా జరుగుతున్న ఆలయంలో భక్తులకు సౌకర్యం కల్పించే వాహనాల సైతం వారు ప్రైవేటు వాహనాలకు అనుమతులు ఇస్తూ ఆలయ బోయకొండ పేరు ప్రతిష్టను భ్రష్టు పట్టిస్తూ 100 ఏళ్ల ఆలయం కోసం కష్టపడిన బోయలను పక్కనపెట్టి వారికంటూ ఒక కమిటీ ఏర్పాటు చేసుకొని అన్ని విధాలుగా అణగదుకుతూ చలామణి అవుతున్న బోయకొండ చరిత్రను వివరించలేని వారు కూడా ఈరోజు ఆలయంలో పెత్తనం ఎలా చేస్తున్నా వీటి పట్ల అధికారులు ఎందుకు మౌనం వడ్డీ వహిస్తున్నారు ఈ ప్రశ్నకు సమాధానం లేదు కమిటీ చైర్మన్ పదవి బీసీలకు కేటాయించి బీసీలకు న్యాయం చేయాలని మరొకసారి బీసీ ఐక్య సంఘాల తరపున డిమాండ్ చేస్తూ ఇప్పటికైనా ఆలయం కోసం తరతరాలుగా ఆలయ నిర్మాణం కొరకు కష్టపడిన వారిని గుర్తించండి లేనియెడల బీసీ ఐక్యతతో బోయకొండ కష్టపడిన వారిని గుర్తించండి లేనియెడల బీసీ ఐక్యతతో బోయకొండ నడిబొడ్డున దేశవ్యాప్తంగా ఉన్నటువంటి బీసీ ఐక్యతను కదిలించే వరకు హెచ్చరిస్తున్నాం బీసీ సోదరా వాల్మీకి ఐక్యత రా కదలిరా

# అప్పుడు అవినీతి.. ఇప్పుడు అడ్డంకులు సృష్టిస్తారా

## డంపింగ్ యార్డ్ విషయంలో చెత్త పనులు ఆపండి

**- మాజీ ఎమ్మెల్యే అనంత, మేయర్ వసీంకు టిడిపి నాయకుల వార్నింగ్**

**- ఎమ్మెల్యే దగ్గుపాటికి మంచి పేరు వస్తుందని అడ్డంకులు సృష్టిస్తున్నారు**

**- ఇలాంటి చర్యలు మానుకోకపోతే ప్రతి చర్యలు తప్పవని హెచ్చరిక**

అధికారంలో ఉండగా డంపింగ్ యార్డ్ విషయంలో అవినీతికి పాల్పడిన వైసిపి నాయకులు ఇప్పుడు అదే డంపింగ్ యార్డ్ ను తరలిస్తుంటే అడ్డంకులు సృష్టిస్తున్నారని అనంతపురం అర్బన్ తెలుగుదేశం పార్టీ నాయకులు తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతపురం అర్బన్ టిడిపి కార్యాలయం నందు కార్పొరేషన్ డైరెక్టర్లు, కార్పొరేటర్లు, టిడిపి నాయకులు పత్రికా సమావేశం నిర్వహించారు. ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ఆధ్వర్యంలో డంపింగ్ యార్డ్ తరలింపుకు వేగంగా అడుగులు పడుతున్న నేపథ్యంలో బుధవారం రోజు కొందరు వైసిపి నాయకులు గ్రామస్తుల ముసుగులో ఆందోళనలు చేశారని విమర్శలు చేశారు. కార్పొరేషన్ డైరెక్టర్లు పోతుల నరసింహులు, పరమేశ్వర్, కార్పొరేటర్లు జనబలం బాబా, బాలాంజనేయులు, తెలుగు యువత జిల్లా ప్రధాన కార్యదర్శి సుధాకర్ యాదవ్, తెలుగుయువత రాష్ట్ర అధికార ప్రతినిధి సాకే లక్ష్మీనరసింహ, టిడిపి మైనార్టీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి ఫిరోజ్ అహ్మద్ లు మీడియాతో మాట్లాడుతూ ఎన్నికలకు ముందు డంపింగ్ యార్డ్ అనంతపురం నగరానికి దూరంగా తరలిస్తామని ఎమ్మెల్యే దగ్గుపాటి హామీ ఇచ్చారన్నారు. అప్పటినుంచి ఏడాది కాలంలో ఎన్నోసార్లు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, మున్సిపల్ శాఖ మంత్రి నారాయణను కలిసి విజ్ఞప్తులు చేశారనన్నారు. ఇప్పుడు అన్ని అడ్డంకులు దాటుకుని డంపింగ్ యార్డ్ తరలిస్తున్న క్రమంలో వైసిపి నాయకులు కొన్ని గ్రామాల ప్రజలను రెచ్చగొట్టి ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారన్నారు. డంపింగ్ యార్డ్ వలన అనంతపురం నగరంలోని కొన్ని కాలనీల ప్రజలు, జాతీయ రహదారి మీదుగా వెళ్లే వాహనదారులు ఎన్ని ఇబ్బందులు పెడుతున్నారో ఇన్ని రోజులు చూసామన్నారు. గత 30 ఏళ్లుగా ఉన్న ఈ సమస్యకు ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పరిష్కారం చూపించబోతున్నారన్నారు. అయితే దీనివలన ఎమ్మెల్యే దగ్గుపాటికి మంచి పేరు వస్తుందన్న కారణంతో వైసీపీ నాయకులు కుట్రలు పన్నుతున్నారన్నారు. ముఖ్యంగా మాజీ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి, మేయర్




వసీం కొందరు నాయకుల ద్వారా ఈ ఆందోళనలు చేస్తున్నారన్నారు. గతంలో డంపింగ్ యార్డ్ తరలించకపోతే వచ్చే ఎన్నికల్లో పోటీ చేయనని చెప్పిన వెంకట్రామిరెడ్డి నిస్సిగ్గుగా 2024లో ఎన్నికల బరిలో నిలిచారన్నారు. అందుకే ప్రజలు తగిన బుద్ధి చెప్పారన్నారు. అయినా ఆయన తీరులో మార్పు రాలేదన్నారు. మీరు చేయలేని పని ఎమ్మెల్యే దగ్గుపాటి చేస్తున్నారన్నారు. మేయర్ వసీం కు కనీసం దీని గురించి మాట్లాడే అర్హత కూడా లేదన్నారు. నాలుగేళ్ల పాటు మీరు అధికారంలో ఉండి చేసిన అవినీతి కార్యక్రమాల గురించి ప్రజలందరికీ తెలుసునన్నారు. ఇప్పటికైనా మీ కుట్రలు మానుకోకపోతే తెలుగుదేశం పార్టీ వైపు నుంచి కూడా ప్రతి చర్యలు ఉంటాయని టిడిపి నాయకులు హెచ్చరించారు. డంపింగ్ యార్డ్ తరలించడం వల్ల అక్కడున్న గ్రామాల ప్రజలకు ఎలాంటి ఇబ్బంది ఉండదని.. అసలు ఆ గ్రామాల పరిసరాల్లోనే డంపింగ్ యార్డ్ ఉండదన్నారు. ఎప్పటికప్పుడు చెత్త శుద్ధి చేస్తారని ఇందులో ఎలాంటి అపోహలు పెట్టుకోవద్దని గ్రామస్థులకు తెలుగుదేశం పార్టీ నాయకులు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు జయరాం నాయక్, కరుణాకర్, నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

## తిరుపతి రూరల్ మండలం సప్తగిరి గ్రామపంచాయతీలో సూపరీపాలన తొలి అడుగు కార్యక్రమాన్ని నిర్వహించారు

**తిరుపతి రూరల్, జూలై 17/ఎల్లో సింగం**

మన నవ్యాంధ్రప్రదేశ్ సృష్టికర్త ఆంధ్రప్రదేశ్ రాష్ట్రముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మరియు చంద్రగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే పులివర్తి నాని ఆదేశాల మేరకు తిరుపతి రూరల్ మండలం సప్తగిరి కాలనీ పంచాయతీ శ్రీ వెంకటేశ్వర కాలనీ 334/337వ బూత్ ఇంచార్జ్ పాల ముంతల సుబ్బు యాదవ్ ఆధ్వర్యంలో ఈరోజు అనగా 17/07/2025 గురువారం ఉదయం 10 గంటలకు సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలోసప్తగిరి కాలనీ పంచాయతీ అధ్యక్షులు అల్లా బాషా మరియు %ఖూా% ముఖ్య సభ్యులు, కేశవ ఆచారి, అప్పిలి ప్రసాద్, సుబ్రమణ్యం ఆచారి, వెంకటాచలం, రమేష్, నాగభూషణం, జై చంద్ర,జి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు పాల ముంతల సుబ్బు యాదవ్ 334/337వ బూత్ ఇంచార్జ్ మరియు చంద్రగిరి నియోజకవర్గ బీసీ సెల్ ఉపాధ్యక్షులు



## నందిగామ మార్కెట్ యార్డ్ చైర్మన్ గా పిట్టల శ్రీదేవి నియామకం



**నందిగామ ఎల్లో సింగం**

నందిగామ మార్కెట్ యార్డ్ చైర్మన్ గా కంచికచర్ల గ్రామానికి చెందిన పిట్టల శ్రీదేవి నీ ప్రకటించిన కూటమి ప్రభుత్వం

## నేడు డంపింగ్ యార్డులో బయోమైనింగ్ ను ప్రారంభించనున్న ఎమ్మెల్యే

## రూ.12.217కోట్లతో 1,68,285 మెట్రిక్ టన్నుల చెత్త తరలింపుకు శ్రీకారం

## 7డివిజన్లలో డ్రైనేజీ, రోడ్ల నిర్మాణాలను ప్రారంభించనున్న దగ్గుపాటి


**అనంతపురం**

అనంతపురం నగరంలోని గుత్తి రోడ్డులో ఉన్న డంపింగ్ యార్డు సమస్యకు శాశ్వత పరిష్కారం దిశగా ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అడుగులు వేస్తున్నారు. ఇందులో మొదటి అంకానికి నేడు శ్రీకారం చుట్టనున్నారు. డంపింగ్ యార్డులో ఉన్న చెత్తను తరలించేందుకు నేడు బయోమైనింగ్ కార్యక్రమాన్ని ప్రారంభించనున్నారు. డంపింగ్ యార్డు వలన ఇప్పటికే రాజీవ్ కాలనీ పంచాయతీ పాటు మరికొన్ని కాలనీల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అలాగే జాతీయ రహదారిలో వాహనదారులకు కూడా ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఈ నేపథ్యంలో ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు డంపింగ్ యార్డు సమస్యకు శాశ్వత పరిష్కారం చూపించబోతున్నారు. ప్రస్తుతం ఇక్కడున్న చెత్తను బయోమైనింగ్ ద్వారా ఎరువుగా మార్చాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇందుకో ఇటీవల టెండర్ల ప్రక్రియ కూడా పూర్తైంది. జిగ్మా



గ్లోబల్ ఎన్విరాన్ సెల్యూషన్స్ సంస్థ ఈ పనులు చేయబోతోంది. జాతీయ రహదారిలో వాహనదారులకు కూడా ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఈ నేపథ్యంలో ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు డంపింగ్ యార్డు సమస్యకు శాశ్వత పరిష్కారం చూపించబోతున్నారు. ప్రస్తుతం ఇక్కడున్న చెత్తను బయోమైనింగ్ ద్వారా ఎరువుగా మార్చాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇందుకో ఇటీవల టెండర్ల ప్రక్రియ కూడా పూర్తైంది. జిగ్మా గ్లోబల్ ఎన్విరాన్ సెల్యూషన్స్ సంస్థ ఈ పనులు చేయబోతోంది.మొత్తం రూ.12.217కోట్లకు టెండర్ దక్కించుకుంది. ఇప్పటికే ఇందుకు సంబంధించిన మిషన్లను డింపింగ్ యార్డులో అమర్చారు. ఇప్పటికే ఇందుకు సంబంధించిన మిషన్లను డింపింగ్ యార్డులో అమర్చారు.1,68,285 మెట్రిక్ టన్నుల చెత్తను తరలించనున్నారు. నేడు ఈ పనులను ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ప్రారంభించనున్నారు. గతంలో ఎదురైన అనుభవాలను దృష్టిలో ఉంచుకుని.. పారదర్శకంగా ఈ ప్రక్రియ సాగేలా చర్యలు తీసుకుంటున్నారు. మరోవైపు 2, 18, 19, 20, 20, 24 డివిజన్లలో డ్రైనేజీలు, 5వ డివిజన్ లో రోడ్డు నిర్మాణానికి భూమి పూజ చేయనున్నారు. మొత్తం కోటి 70లక్షలతో ఈ పనులను చేపడుతున్నారు.

## నిశ్చితార్థ శుభకార్యానికి ముఖ్యఅతిథిగా హాజరైన చంద్రగిరి ఎమ్మెల్యే



**చిత్తూరు (చంద్రగిరి) జూలై 17/**

చిత్తూరు మురుకంబట్టు లోని ఓ ప్రైవేటు కళ్యాణ మండపంలో జరిగిన శుభకార్యానికి ముఖ్యఅతిథిగా హాజరైన చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని వంశీ ప్రియ %ఆ% వంశీ చౌదరి ల నిశ్చితార్థ కార్యక్రమానికి హాజరైన చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని కాబోయే వధూవరులు వంశీ ప్రియ %ఆ% వంశీ చౌదరిలను ఆశీర్వదించి... శుభాకాంక్షలు తెలియజేసిన నాని .

# ప్రజలకు సుపరిపాలన అందించడమే ప్రభుత్వ ముఖ్య ధ్యేయం

## రంపచోడవరం ఎమ్మెల్యే మిరియాల శిరీష విజయభాస్కర్

**రంపచోడవరం జూలై 17( ఎల్లో సింగం ప్రతినిధి):**

అల్లూరి జిల్లా, రంపచోడవరం నియోజకవర్గ గౌరవ ఎమ్మెల్యే శ్రీమతి మిరియాల శిరీష దేవి గారు రంపచోడవరం మండలం ముసురుమిల్లి గ్రామంలో "సుపరిపాలనలో – తొలి అడుగు ఇంటింటి కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.. ముందుగా రంపచోడవరం నియోజకవర్గ గౌరవ ఎమ్మెల్యే శ్రీమతి మిరియాల శిరీష దేవి గారు, రంపచోడవరం మండలం ముసురుమిల్లి రిజర్వాయర్ నుంచి నీటిని విడుదల చేయడం. ఈ సందర్భంగా గౌరవ ఎమ్మెల్యే శిరీష దేవి గారు మాట్లాడుతూ ముసురుమిల్లి రిజర్వాయర్ పథకం ముసురుమిల్లి గ్రామం రంపచోడవరం మండలం అల్లూరి సీతారామరాజు జిల్లాలో సీతపల్లి వాగు మీద నిర్మించిన మధ్యస్థ నీటిపారుదల ప్రాజెక్ట్.ప్రధానంగా 9164 హెక్టార్లకు (22643 ఎకరాలు) సాగునీరు మరియు కాలువ ను ఆనుకొని 23 గ్రామాలకు తాగునీటిని అందించడానికి సీతపల్లి వాగుపై ఏర్పాటు చేసిన పథకం..102 మీటర్ల పొడవు గల స్పెల్ వే మరియు 871 మీటర్ల ఎర్త్ డ్యామ్ తో కూడిన ప్రాజెక్ట్,ప్రాజెక్ట్ కు ఎడమ వైపున ఉన్న హెడ్ స్లూయిస్ ద్వారా 7.12 క్యూసేక్ నీటిని ప్రధాన కాలువలోకి విడుదల చేసి 22643 ఎకరాల విస్తీర్ణంలో నీటిపారుదల సౌకర్యాన్ని అందిస్తుంది. ప్రధాన కాలువ పొడువు 32. 35 కి.మ, లెఫ్ బ్రాంచ్ కెనాల్ 9,115 కి.మీ మరియు డిస్ ట్రై బ్యూటరీ





కాలువలద్వారా అల్లూరి సీతారామ రాజు జిల్లాలోని రంపచోడవరం, గంగ వరం, దేవీపట్నం మండలాలకు మరియు తూర్పుగోదావరి జిల్లాలోని కోరుకొండ, గోకవరం మండలాల్లోని 22643 ఎకరాల ఆయకట్టుకు నీరు అందిస్తుంది అని ఈ సందర్భంగా మాట్లాడరు,ఈ సందర్భంగా గౌరవ ఎమ్మెల్యే శిరీష దేవి గారు, కూటమి పార్టీల శ్రేణులతో ముసురుమిల్లి గ్రామంలో ఇంటింటికి తిరుగుతూ ప్రభుత్వం ఏడాది కాలంలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ముసురుమిల్లి గ్రామంలో ఇంటింటికి తిరుగుతూ ప్రభుత్వం ఏడాది కాలంలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. గ్రామస్తులు మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలు మాకు బాధ్యతగా ఉన్నాయని, కూటమి ప్రభుత్వం మంచిగా పాలిస్తుందని, ముఖ్యమంత్రివర్యులు చంద్రబాబునాయుడు గారి నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి పథం లో ముందుకు సాగుతుందని తెలిపారు.మధ్యాహ్నం 4:30 గంటలకు రంపచోడవరం మండలంలోని శ్రీ గడి బాపనమ్మ బోనాల జాతరలో పాల్గొన్నారు,సీతపల్లి %=ఆ=% కాలనీ నుండి బాపనమ్మ తల్లి గుడి వరుకు నడుచుకుంటూ అమ్మవారికి మన యం.యల్.ఎ గారు శ్రీ.గడి బాపనమ్మ వారికి బోనాలు అర్పించారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజలు, ఇరిగేషన్ అధికారులు,మాజీ %ఎశ్రీఝ% సీతంసెట్టి వెంకటేశ్వర్లుగారు , మాజీ %ఎశ్రీఝ% బాబు రమేశ్ గారు రంపచోడవరం మరియు దేవీపట్నం మండల తెలుగుదేశం పార్టీ నాయకులు,కారం సురేష్ గారు ,అడబాల బాపిరాజు గారు మరిచెట్ల బుజ్జి గారు ,దేవీపట్నం సొసైటీ చైర్మన్ బాబురావు గారు ,%ూవీజ% వైస్ చైర్మన్ సలాది బాపిరాజు గారు, గోళ్ళ చంటి గారు , పండు గారు , నిరంజిని దేవి గారు , పండ బాబీ గారు , వెంకన్న గారు , రమణ గారు , గణపతి గారు ,సొసైటీ సభ్యులు, కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు..

## సీతమ్మసాగర్ కులం కోసం చేయకూడదు. టి. జి వెంకటేష్

**తిరుపతి జూలై 17/ఎల్లో సింగం**

తిరుపతి మున్సిపల్ కులస్థల సమావేశంలో శ్రీ పంగులూరి సీతమ్మసాగర్ గారి అధ్యక్ష వర్ధత్వం లోను ఆశ్రమలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గారు, రాష్ట్ర విద్యాశాఖామంత్రి నారా లోకేష్ కోసం చేయలేదని విజ్ఞప్తి చేస్తున్నాము.

కర్నూలుకు చెందిన మాజీ ఎం.ఎల్.సి, డి.టి.వెంకటేష్, ఆయన అనుచరులు సీతమ్మసాగర్ భూమి 42 ఎకరాలు తన సొంత ఆస్తులని దివానాలు సృష్టిస్తున్నారు. బ్రతికున్నదిచనిపోయిన,రెకార్డులు, రెకార్డులు లేవు అనుకుంట మైనముగా మారుస్తుంది. మంగళ్ళకు సంబంధించి దీపకంబం మారునాకు 'ఆశీర్వాదం' ఇస్తారని టి. జి చెబుతున్నాడు. తిరుపతి కనకదాచారి ఆశ్రయం ధర్మకర్తను మలసమావేశాలలో అమానుషంగా అక్రమ కేసులు పెడుతున్నారు. టి.జి బెదగంగాభావిస్తున్నాము.సీతమ్మసాగర్ భూములలో టి. జి.వెంకటేష్ ఎలాంటి సంబంధం లేదు రెండు రోజులు క్రితంపరిశీలన పర్చిన టి.జి వెంకటేష్ సీతమ్మ భూములలోని మరుగున లోపల స్థలమునుంచిస్థానిక కార్యాలయాలు రోజును రుజువూన్ని ప్రాథమిక అక్రమంగా కాలంగాదు. ఇదిజరిగింది. శ్రీ పంగులూరి సీతమ్మసాగర్ గారి అధ్యక్షత వహించిన టి.జి వెంకటేష్ చర్యగా ఆశిస్తున్నాము.ఇదేసందర్భంగా కూడా టి.జీ వెంకటేష్ సీతమ్మసాగర్ విషయంలో కమిటీ సభ్యున్ని బెదిరించడం, దుర్భాషలాడటం బహిరంగ సమావేశంలో తిరుపతి వైష్ణవులు దంగలుగా చిత్రీకరించి ప్రయాణాలువేయడం దురదృష్టకరం, మహిళల నుప తిరుపతి అర్పిత్యులపై అగ్రేగతిగా కేసులు అక్రమ పెట్టించడం జరిగింది.పండలు శ్రీమతి శ్రీమతి పంగులూరు సీతమ్మ ప్రపన్న తప్పు అధ్యక్షతకు సంక్షేమ, శ్రీ కన్న పదమేశ్వరి ఆలయ నిర్మాణం, తిరుమల శ్రీవారి దర్శనం వచ్చు యాత్రికుల కోసం ఉచిత వసతి ఏర్పాటు చేయడానికి భూమిని 42 కట్టలు ఇచ్చి తర్వాత ఇచ్చి వేయాలన్న తిట్టాయను నిరుపద వైష్ణ విద్యాదుల విశాలస్థాల కోసం 42 ఎకరాల విస్తీర్ణం గల భూమిని మతసంస్థలు మతరాజానికి తిరుపతి శ్రీ కన్యాకా



పరమేశ్వరి ఆలయం ఆలయ పాలకమండలి ధర్మస్థానం నిరుపద్యం పిలువాదాడా తెలియజేశారు. రిజిస్టర్ డాక్యుమెంటు నం. 10/1926, తేది.04.04.1926 అనాయము అనుగుణంగా విలువూనా ప్రకారం ప్రభుత్వ కార్యవర్తనం పొందడానికి అమలు చేయడానికి పూన్ల విషయంలో వున్నాము.తిరుపతిసీతమ్మసాగర్ గ్రామాల పరిరక్షణ కోసం శ్రీ కన్యాకా పరమేశ్వరి ఆలయం తప్పున ధర్మస్థానం తరఫున మేము పోలీస్ స్టేషనుకు విలువూనా అమలుకు వేటుగా తిరుపతి ప్రజా సంఘాలు రాజకీయ పార్టీలు తెలుగు రాష్ట్రాల ఆపత్ములను సహకరించాలని విజ్ఞప్తి చేస్తున్నాము.శ్రీ కన్యాకా పరమేశ్వరి అన్వారి ఆలయం అధీనత తరఫున రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ విద్యాశాఖామంత్రి నారా లోకేష్ కోసం వేడుకొని సీతమ్మసాగర్ అక్రమాలను అదుపు చేయాలి. టీ.జి . వెంకటేష్, ఆయనఅనుచరులు చేయకూడదని విజ్ఞప్తి చేస్తున్నాము.పోమిడి సత్యనారాయణ రెడ్డిఅధ్యక్షులు శ్రీ కన్యాకా పరమేశ్వరి దేవస్థానంమరియు పంగులూరి సీతమ్మ గారి ఆర్యవైశ్య ధర్మసత్రం, కార్వేటి, తిరుపతి.

## రోగులకు మెరుగైన వైద్యమందేలా చర్యలు తీసుకోవాలి

**– ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణ**

**సీతంపేట జూలై 17(ఎల్లో సింగం)**



సీతంపేట ఏరియా ఆసుపత్రికి వైద్య సహాయం నిమిత్తంవచ్చిన రోగులకు సకాలంలో మెరుగైన వైద్యసేవలం దించాలని పాలకొండ నియోజకవర్గం శాసనసభ్యుడునిమ్మక జయకృష్ణ అన్నారు. సీతంపేట ఏరియాఆసుపత్రి ఆపరేషన్ థియేటర్లో కార్పొరేట్ సోషల్రెస్పాన్సిబిలిటీలో భాగంగా డెక్కన్ కంపెనీ నుంచిఆసుపత్రికి అందిన నూతన సీఆర్ఎం యంత్రాన్నిఆసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్, ఎమ్మెల్యే నిమ్మకజయకృష్ణ గురువారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆసుపత్రిలోని వార్డులను ఐటీడీఏప్రాజెక్ట్ అధికారి సి.యశ్వంత్ కుమార్ రెడ్డితో కలసిసందర్శించి రోగులను పరామర్శించారు.రోగులతోమాట్లాడి ఆసుపత్రిలో సేవలు సంతృప్తి స్థాయిలో అందుతున్నాయా.. లేదా.. అని ఆరా తీశారు. వైద్యులకు సూచలిస్తూ రోగులకు ఎటువంటి అసౌకర్యంకలగకుండా చూసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ఇక్కడ పనిచేస్తోన్నవైద్యాధికారులు, సిబ్బంది సమిష్టి కృషితో ప్రభుత్వఆసుపత్రి అంటే రోగులకు ధైర్యం, నమ్మకం భరోసాకలిగేలా సేవలందించాలన్నారు. ఆక్సిజన్ను నిల్వఉంచే ఏర్పాట్లపై చర్చించారు. సమిష్టి కృషి, సహకారంతో రోగులకు మెరుగైన వైద్య సౌకర్యాలనుకల్పించాలన్నారు. వైద్య పరీక్షల నిర్వహణపై ఆయనఆరా తీశారు. ప్రతిరోజు వచ్చే రోగులకునాణ్యమైన,సంతృప్తికరమైన వైద్యసేవలందించాలని వైద్యాధికారులకు సూచించారు. అల్ట్రా సౌండ్ పరీక్షల్లో మహిళలకు ప్రత్యేక చర్యలు చేపట్టాలన్నారు. ఆసుపత్రిలోపరిశుభ్రత, పారిశుధ్యం మెరుగునకు మరిన్ని చర్యలుచేపట్టాలన్నారు. ఆసుపత్రి ప్రాంగణంలో మంచి చెట్లునాటి పచ్చదనం పెంపొందించాలని అభివృద్ధి కమిటీసభ్యులు, వైద్యాధికారులకు ఆయన సూచించారు.మానసిక ప్రశాంతత, ఆహ్లాదకరమైనవాతావరణాన్నికల్పించేలా చూడాలన్నారు. ఆసుపత్రి అభివృద్ధికి అవసరమైన పరికరాలు ప్రభుత్వం నుంచి రప్పించేందుకులేఖ ద్వారా కోరామని చెప్పారు. తక్షణమే అవసరమైన పరికరాలు అందుబాటులోనున్న నిధుల నుంచికొనుగోలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్పర్సన్ బిడ్డిక సంధ్యారాణి,గిరిజన సలహా మండలి సభ్యుడు సవర మాలయ్య,కూటమి నాయకులు సవర తోట ముఖలింగం, ఇమరక పవన్, ఇమరక ప్రసాద్ తదితరులు పాల్గొనగా,ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ బి. శ్రీనివాసరావు,గైనకాలజిస్ట్ ఉష, జనరల్ సర్జన్ శ్రీనివాసరావుతదితరవైద్యాధికారులు,సిబ్బందిపాల్గొన్నారు.


## నియోజకవర్గంలో సబ్ స్టేషన్లు, ట్రాన్స్ ఫార్మర్లు ఏర్పాటు చేయండి

**- విద్యుత్ శాఖ సీఎండీ సంతోషరావుకు ఎమ్మెల్యే దగ్గుపాటి విజ్ఞప్తి**

**- తిరుపతిలోని కార్యాలయంలో సీఎండీకి వినతి పత్రం అందజేసిన ఎమ్మెల్యే**

**అనంతపురంజూలై 17/ఎల్లో సింగం**

అనంతపురం అర్బన్ నియోజకవర్గంలో విద్యుత్ సమస్యలను పరిష్కరించాలని విద్యుత్ శాఖ సీఎండీని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ విజ్ఞప్తి చేశారు.తిరుపతిలోని సదరన్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ ఆఫ్ ఏపీ కార్యాలయంలో సీఎండీ సంతోషరావును ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ కలిశారు. నగరంలో కొన్ని చోట్ల అదనంగా సబ్



స్టేషన్లను నిర్మించాల్సి ఉందన్నారు. ఇప్పటికే స్థల సేకరణ కూడా చేస్తున్నామని త్వరితగతిన వాటిని పూర్తి చేయాలన్నారు. అలాగే నూతన ట్రాన్స్ ఫార్మర్లు కూడా రూరల్ పరిధిలో ఎక్కువగా అవసరం ఉందన్నారు. వాటిని కూడా మంజూరు చేయాలని కోరారు. కొన్ని చోట్ల విద్యుత్ లైన్లు ప్రజలకు ఇబ్బందికరంగా ఉందని వాటిని పూర్తిగా మార్చాల్సి ఉందన్నారు. ప్రజలకు ఇబ్బంది లేకుండా నిరంతరాయంగా విద్యుత్ సరఫరా ఉండేలా చూడాలని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ కోరారు. దీనిపై సీఎండీ సంతోషరావు సానుకూలంగా స్పందించారు. అనంతపురం జిల్లా ఎస్ఈతో మాట్లాడి వెంటనే సమస్యలన్నింటిని పరిష్కరిస్తామన్నారు.

YELLOW SINGAM (VEERAMACHINENI BROADCASTING PRIVATE LIMITED) CHIEF EDITOR: VEERAMACHINENI SURYA CHOWDARY ADDRESS :40-9-99, Ramakrupa complex, Sai Nagar, Benz Circle, Vijayawada, Andhrapradesh, Pin: 520010 CELL: 9949093032 Email: yellowsingamcbn@gmail.com Website: www.yellowsingam.in